జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 15 | హైదరాబాద్, ఏప్రిల్ 02 ఆదివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## దేశంలో రైతు సంఘటిత శక్తిని..

# ఏకం చేద్దాం..

## సీఎం కేసీఆర్ పిలుపు



హైదరాబాద్ : దేశంలో రైతు సంఘటిత శక్తిని ఏకం చేద్దామని బీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్య మంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. 14 మంది ప్రధానులు మారినా దేశ ప్రజల తలరాత మాత్రం మారలేదు అని కేసీఆర్ పేర్కొన్నారు. మహారాష్ట్ర షెట్కారీ సంఘటన్ రైతు నేత శరద్ జోషి ప్రణీత్ తో పాటు పలువురు రైతు నేతలు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందరభంగా వారందరికీ సీఎం కేసీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించారు. బీఆర్ఎస్‌లో చేరిన మరాఠా రైతు సంఘం నేతలకు సాదర స్వాగతం. రైతుల పోరాటం న్యాయబద్ధమైనది. తలచుకుంటే సాధ్యం కానిదంటూ ఏమీ ఉండదు. చిత్తశుద్ధితో పని చేస్తే గెలిచి తీరుతాం. నా 50 ఏండ్ల రాజకీయ అనుభవంలో ఎన్నో అటుపోట్లు ఎదుర్కొన్నాను. తెలంగాణలో ఏం చేశామో మీరంతా ఒకసారి చూడండి. కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించండి అని కేసీఆర్ రైతు నేతలకు సూచించారు. 13 నెలల పాటు దేశ రాజధానిలో రైతులు పోరాడారు అని కేసీఆర్ గుర్తు చేశారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన రైతులను ఉగ్రవాదులన్నారు.. ఖలీస్తానీలన్నారు.. వేర్పాటువాదులన్నారు. రైతుల పోరాటంతో మోదీ దిగివచ్చి క్షమాపణ చెప్పారు. 750 మంది రైతులు చనిపోతే ప్రధాని కనీసం స్పందించలేదు. మన దేశంలో దేనికి కొదవ లేదు. అయినప్పటికీ రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు రైతులు, చేనేతలు ఆత్మహత్యలు చేసుకునేవారు అని కేసీఆర్ గుర్తు చేశారు. వ్యవసాయాన్ని సుస్థిరం చేశాక రైతుల ఆత్మహత్యలు ఆగాయి. రైతుల గోస చూసి నాకు కన్నీళ్లు వచ్చేవి. దేశంలో 94 లక్షల ఎకరాల్లో వరి పండుతుంది. అందులో 56 లక్షల ఎకరాల వరి తెలంగాణలోనే పండుతుంది అని కేసీఆర్ తెలిపారు.

# బహుజన రాజ్యాధికారమే మన లక్ష్యం

## బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకుందాం

## తిరుపతి పార్లమెంట్ సర్వసభ్య సమావేశంలో

## పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్. కటికల శివభాగ్యరావు




తిరుపతి(ప్రజాపాలన ప్రతినిధి ):బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా బహుజనుల ఆత్మ గౌరవాన్ని పరిరక్షించుకుందామని పూలే అంబేద్కర్ రాజ్యాధికారి సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ కటికల శివభాగ్యరావు IRS vrs పిలుపునిచ్చారు. శనివారం పార్స్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్స్ డాక్టర్ పరమశివన్ ,షంషేర్ సయ్యద్,ఎపి మీడియా ఇంఛార్జి గురజాల.శ్రీనివాస్ తో కలిసి తిరుపతి పార్లమెంట్ సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ కన్వీనర్ డాక్టర్.కె.శివభాగ్యరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండి బహుజన నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో బహుజనుల సమస్యలపై సమిష్టి ఇష్టాగోష్టి చర్చ జరిగింది.డాక్టర్ శివ భాగ్య రావు మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆశయాల పట్ల అవగాహన కల్పించడానికి కదలి రావాలని పిలుపునిచ్చారు. (మిగతా 2లో..)

# సెక్రటరీని విచారించిన సిట్

## గంటన్నరపాటు ప్రశ్నించిన అధికారులు




హైదరాబాద్ : టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీలో సిట్ విచారణ కంటిన్యూ అవుతోంది. ఇప్పటివరకు 12 మందిని కస్టడీలోకి తీసుకొని విచారించిన సిట్ అధికారులు.. ఏప్రిల్ 1న టిఎస్‌పిఎస్సీ బోర్డు మెంబర్ లింగారెడ్డిని రెండు గంటల పాటు విచారించారు. సిట్ చీఫ్ ఎఆర్ శ్రీనివాస్ అధ్వర్యంలో ఎంక్వైరీ కొనసాగింది. లింగారెడ్డి స్టేట్ మెంట్ ను అధికారులు రికార్డు చేశారు. పేపర్ లీకేజీలో అరెస్ట్ అయిన నిందితుడు రమేష్.. లింగారెడ్డికి పీఏగా ఉన్నాడు. ఇక ఇదే కేసులో టిఎస్‌పిఎస్సీ సెక్రటరీ నఅనితా రామచంద్రన్ ను 4 గంటల పాటు సిట్ అధికారులు విచారించారు. పేపర్ తయారీ, వాటి భద్రత,పరీక్షల నిర్వహణపై వారి వాగ్మూంలాన్ని అధికారులు నమోదు చేశారు. మరోవైపు గ్రూప్ 1 పరీక్షలో 100 మార్కులకు పైగా వచ్చిన అభ్యర్థులను సైతం సిట్ విచారించనుంది. మొత్తం 6 పరీక్షలకు చెందిన ప్రశ్న పత్రాలు లీక్ అయినట్లుగా సిట్ గుర్తించింది. ప్రస్తుతం శమీమ్, సురేష్, రమేష్ లను కస్టడీలోకి తీసుకుని సిట్ విచారణ చేస్తోంది.



## శరత్ చంద్రారెడ్డికి మధ్యంతర బెయిల్

హైదరాబాద్ :ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కీలక పరిణామం చోటుచేసుకుంది. నిందితుడు శరత్ చంద్రారెడ్డికి బెయిల్ మంజూరు అయింది. తన భార్య అనారోగ్య కారణంగా బెయిల్ కావాలని ఆయన వేసిన పిటిషన్ పై విచారించిన రౌస్ ఎవెన్యూ కోర్టు.. 4 వారాల మధ్యంతర బెయిల్ ను మంజూరు చేసింది. ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న ఆయన త్వరలోనే విడుదల కానున్నారు. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన లిక్కర్ కేసులో శరత్ చంద్రారెడ్డి కీలక నిందితుడిగా ఉన్నారు. ఆయనకు చెందిన మూడు కంపెనీల ద్వారా 64 కోట్లకు పైగా ఇప్పటికే అక్రమంగా సంపాదించినట్లు ఈడీ గుర్తించింది.

## ఉప్పల్‌కు అదనపు మెట్రో రైళ్లు, ఆర్టీసీ బస్సులు

హైదరాబాద్ : ఐపీఎల్ సందడి మొదలైంది. ఏప్రిల్ 2న మధ్యాహ్నం 3.30గంటలకు ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఇందుకు సంబందించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇక అభిమానులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అదనంగా మెట్రో రైళ్లను నడపనున్నట్లుగా మెట్రో ప్రకటించింది. రద్దీ దృష్ట్యా నాగోల్–అమీర్‌పేట మార్గంలో ఎక్కువ సంఖ్యలో రైళ్లను నడపనున్నట్లు మెట్రో అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి అధిక సంఖ్యలో మెట్రో సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

# సుఖేష్ లీక్స్..!

## మండుతున్న తెలంగాణ రాజకీయాల్లో పెట్రోల్ పోసిన సుఖేష్ చంద్రశేఖర్..



ఢిల్లీ: 200 కోట్ల ఛీటింగ్ కేసులో నిందితుడు. తీహార్ జైల్లో రిమాండ్ ఖైదీ. ఆర్థిక నేరగాడు. మహా మాయగాడు. మోసగాడు. ఇలా చెప్పుకుంటూ పోతే సుఖేష్ చంద్రశేఖర్ నేరాల చిట్టా కొండవీటి చాంతాడే అవుతుంది. 200 కోట్ల ఛీటింగ్ కేసులో నిందితుడు. తీహార్ జైల్లో రిమాండ్ ఖైదీ. ఆర్థిక నేరగాడు. మహా మాయగాడు. మోసగాడు. ఇలా చెప్పుకుంటూ పోతే సుఖేష్ చంద్రశేఖర్ నేరాల చిట్టా కొండవీటి చాంతాడే అవుతుంది. 2017 నుంచి జైల్లోనే మగ్గుతున్నాడు. అలాంటి వ్యక్తి దేశరాజకీయాలను కుదిపేస్తున్న బర్నింగ్ టాపిక్‌ను టచ్ చేశాడు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ సెంట్రిక్‌గా మొదలు పెట్టి హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ వరకూ వచ్చేశాడు. లేఖలో అనేక సంచలన ఆరోపణలు చేశాడు. లిక్కర్ స్కామ్ దర్యాప్తు క్లైమాక్స్‌కు చేరిన టైమ్‌లో సుఖేష్ ఎందుకు నోరు విప్పాడన్నదే ఇప్పుడు అసలు పాయింట్

## ప్రభుత్వ భూములు అమ్మడం అంటే

# తెలంగాణను అమ్మడమే...

- భూములు అమ్మి నిధులు సమకూర్చుకోవడాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది...
- తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నది రాష్ట్ర సంపద కాపాడుకోవడానికి, అమ్మడానికి కాదు..
- నిరుద్యోగ భృతి ఇస్తానన్న కేసీఆర్ భృతి ఇవ్వలేదు, ఉద్యోగాలు ఇవ్వలేదు..
- సింగరేణిలో ఉద్యోగాలు కోల్పోయి కార్మికులు ఉపాధి కోసం వలస వెలుతున్నారు ...
- టి ఎస్ పి ఎస్ స్వతంత్రపత్తి కలిగిన వ్యవస్థ రాష్ట్రపతి వీరిపై చర్యలు తీసుకోవాలి..



మంచిర్యాల బ్యూరో, మార్చి 01, ప్రజాపాలన:ప్రభుత్వ భూములు అమ్మడం అంటే తెలంగాణ రాష్ట్రాన్ని అమ్మడమే అని , ప్రభుత్వ ఆధీనంలోని భూములను అమ్మి నిధులు సమకూర్చుకోవడాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. అత్ సే అత్ జోడో పాదయాత్రలో భాగంగా మంచిర్యాల జిల్లాలో ఆయన పాదయాత్ర చెప్పారు. శనివారం నెన్నల్ మండలంలోని,ఆవడం గ్రామంలో ఆయన పాదయాత్ర కొనసాగింది. (మిగతా 2లో..)

పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
E-mail : ambedkarrajaneethimovement@gmail.com website : www.puleambedkarrajyadhikarasamithi.com
ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి
బహుజన మిత్రులారా !
జై భీమ్
భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.
అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్ధించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాగుదాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.
సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.
ప్రధాన ఆశయాలు
సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగాహన కల్పించడానికి రండి కదలి రండి.
1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యాంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
5. డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ, బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం : కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతా కులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సరాలలో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.
ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా http://www.puleambedkarrajyadhikarasamithi.com/ వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించు కునేందుకు రండి.. కదలి రండి...
కమిటీల నిర్మాణం
రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది
Contact No : 7660027683

## ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం

హైదరాబాద్ 1 ఏప్రిల్ ప్రజాపాలన: ప్రతి సంవత్సరం, ఏప్రిల్ 2 వ తేదీన , ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ గురించి అవగాహన కల్పించడానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవాన్ని జరుపుకుంటారు.2008 ప్రారంభంలో, యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ ఏప్రిల్ 2 వ తేదీని ప్రపంచ ఆటిజం అవేర్‌నెస్ డేగా ప్రకటించింది. ఇది ఒక వ్యక్తి యొక్క సామాజిక పరస్పర చర్య మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలను ప్రభావితం చేసే న్యూరో డెవలప్‌మెంటల్ డిజార్డర్ అని అంటారు.ప్రపంచ ఆటిజం అవగాహన రోజు 2 ఎప్రిల్ 2023. పిల్లలకి మూడు సంవత్సరాల వయస్సు వచ్చేలోపు ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ ఆటిజం లక్షణాలను గుర్తించవచ్చు నని ప్రఖ్యాత నిపుణులు నిర్ధారించారు.ఈ రుగ్మత సాధారణంగా మెదడు అభివృద్ధి మరియు జన్యు శాస్త్రంలో జీవ సంబంధమైన వ్యత్యాసాల వల్ల వస్తుందంటారు.రోగి(లు) వీలైనంత త్వరగా వైద్య సహాయం కోరితే ఈ రుగ్మత తీవ్రతను అరికట్టేందుకు అవకాశం ఉంది.ప్రపంచ ఆటిజం అవగాహన రోజు లక్ష్యం ఆటిజంతో బాధపడుతున్న వ్యక్తులు ప్రతిరోజూ ఎదుర్కొనే అడ్డంకుల వైపు దృష్టిని ఆకర్షించడం. ఆటిజం అనేది ఒక ప్రధాన ప్రపంచ ఆరోగ్య సమస్యగా సూచించారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజల నుండి మరింత అవగాహన పొందవలసి ఉంది. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 2వ తేదీన ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ గురించి ప్రజలకు బోధించేలా చేస్తుంది.ఆటిజం స్పెక్ట్రమ్‌పై వ్యక్తులతో చర్చ జరుగుతుంది. పని చేసే ప్రదేశంలో వారు ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి మాట్లాడతారు. అలాగే, మహమ్మారి కారణంగా, చాలా మంది ఆటిస్టిక్ విద్యార్థుల చదువుకు అంతరాయం ఏర్పడింది. అందువల్ల ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యం 4 కింద వారి విద్యపై దృష్టి కేంద్రీకరించబడుతుంది. ఇది జీవితకాల అభ్యాస అవకాశాలను ప్రోత్సహించడంపై దృష్టి పెడుతుంది. అందరికీ నాణ్యమైన విద్యను అందిస్తుంది. ఈ సంవత్సరం థీమ్ ఆటిస్టిక్ వ్యక్తులు కూడా సాధారణ వ్యక్తి వలె నాణ్యమైన విద్యను పొందే హక్కును కలిగి ఉన్నారనే వాస్తవాన్ని ప్రచారం చేస్తుంది.

ప్రపంచ ఆటిజం అవగాహన రోజు గత సంవత్సరాల థీమ్‌లు

ప్రపంచ ఆటిజం అవేర్‌నెస్ డే ఐక్యరాజ్యసమితి నిర్ణయించిన నిర్దిష్ట థీమ్‌పై దృష్టి సారించింది. గత కొన్ని సంవత్సరాలుగా థీమ్స్ ఈ క్రింది విధంగా ఉన్నాయి:

2012: “అధికారిక “అవేర్‌నెస్ రైజింగ్” స్టాంప్ ప్రారంభం”
2013: “ఆటిజం యొక్క వైకల్యం లోపల సామర్థ్యాన్ని జరుపుకోవడం”
2014: “సమిష్టి విద్యకు తలుపులు తెరవడం”
2015: “ఉపాధి: ది ఆటిజం అడ్వాంటేజ్”
2016: “ఆటిజం అండ్ ది 2030 ఎజెండా: ఇన్‌క్లూజన్ అండ్ న్యూరోడైవర్సిటీ”
2017: “స్వయంప్రతిపత్తి మరియు స్వీయ-నిర్ణయం వైపు”
2018: “ఆటిజంతో మహిళలు మరియు బాలికలకు సాధికారత కల్పించడం”
2019: “సహాయక సాంకేతికతలు, క్రియాశీల భాగస్వామ్యం”
2020: “ది ట్రాన్సిషన్ టు యుక్తవయస్సు”
2021: “కార్యస్థలంలో చేర్చడం”
2022: “అందరికీ కలుపుకొని నాణ్యమైన విద్య”

ఐక్యరాజ్యసమితి ఎల్లప్పుడూ అన్ని రకాల వైకల్యాలున్న వ్యక్తులందరి శ్రేయస్సు మరియు హక్కులను సులభతరం చేసింది. 2008 ప్రారంభంలో, యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ ఏప్రిల్ 2 వ తేదీని ప్రపంచ ఆటిజం అవేర్‌నెస్ డేగా ప్రకటించింది. ఈ తీర్మానం 2007లో అమలులోకి వచ్చింది మరియు ఆమోదించబడింది. అప్పటి నుండి ప్రతి ఏటా ఏప్రిల్ 2 న ఈ దినోత్సవాన్ని పాటిస్తున్నారు. ప్రపంచ ఆటిజం దినోత్సవంయొక్క ఏడు అధికారిక ఆరోగ్య-నిర్దిష్ట రోజులలో ఒకటి ఆటిజం అవగాహన దినోత్సవం. -అంజయ్య తాల్క ఎం.యస్.సి. సైకాలజీ స్టూడెంట్.

## వాహనదారులు పలు జాగ్రత్తలు పాటించండి: మధిర రూరల్ ఎస్సై కె.శ్రీధర్



మధిర,ఏప్రిల్ 1 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలో వాహనదారులు పలు జాగ్రత్తలు పాటించండి అంటూ మధిర రూరల్ ఎస్సై కె. శ్రీధర్ తెలిపారు. వాహనాలు నడుపుతున్నప్పుడు ఈ భూమిపై మరో జన్మ పొందటానికి తల్లి గర్భంలో 9 నెలలు వేచి చూడాలి,నడవడానికి 2 సంవత్సరాలు,స్కూలుకి వెళ్లడానికి 3 సంవత్సరాలు, ఓటు హక్కు కై 18 సంవత్సరాలు,ఉద్యోగం కోసం 25 సంవత్సరాలు, పెళ్లి కోసం 25 నుండి 30 సంవత్సరాలు ఇలా ఎన్నో సందర్భాలలో వేచి ఉంటాము. ఓవర్ టెక్ చేసే సమయంలో, వాహనాలు నడుపుతున్నప్పుడు, 30 సెకండ్లు కూడా ఆగలేక పోతున్నాము.తరువాత తప్పిపోయి ఏమన్నా యాక్సిడెంట్ అయితే హాస్పటల్లో గంటలు, రోజులు, వారాలు, నెలలు, అవసరమైతే సంవత్సరాలు కూడా కోలుకో లేని పరిస్థితి ఏర్పడుతుందని,కొన్ని సెకండ్ల గడబిడ ఎంత భయంకరమైన పరిమాణాలు ఎదుర్కొంటున్నారు ఆలోచించండనీ,ముందు వెళ్లేవాడు వెళ్ళని, వెనకాల హాయిగా వెళ్ళిపో,దయచేసి సరైన వేగం, సరైన దిశలో ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ... హెల్మెట్ వాడుతూ... వాహనాలు నియంత్రణలో ఉంచుకొని నడపండనీ,సురక్షితంగా మీ గమ్యాన్ని చేరుకోండనీ తెలియపరిచారు.మీకోసం, మీ యొక్క కుటుంబ సభ్యులు, పిల్లలు మీ ఇంటి వద్ద ఎదురు చూస్తుంటారని మీ కుటుంబం కోసం తగు జాగ్రత్త తీసుకోవాలని వాహనదారులకు తెలిపారు.

# బహుజన రాజ్యాధికారమే మన లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



బహుజన కులాల మధ్య అంతరాలను తొలగించి మన పార్స్ సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మగౌరవాన్ని కాపాడుకుందామన్నారు. సమసమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాదిమంది సభ్యులుగా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడవాలని సూచించారు. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.. గుడిసెలను ఇంకా పూరి గుడిసెలుగా.. మురికివాడలో ఇంకా మురికికూపాలుగా తయారు చేస్తూ




అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నాయని , అందుకోసమే దేశ అభివృద్ధి




కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలి అన్నదే ప్రధానమైన ప్రతిపాదనగా ఆయన స్పష్టం చేశారు. అనంతరం పలువురు బహుజన నాయకులకు పలు విభాగాలకు బాధ్యతను అప్పగిస్తూ నియామక పత్రాలను అందజేశారు.కార్య క్రమంలో ముందుగా, పూలే అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులను సన్మానించారు .ఈ కార్యక్రమం లో బిసి నాయకులు ఈ ఆల్మెన్ రాజ్,పార్స్ విద్యార్థి విభాగం నాయకులు కన్నా వెంకట్,బహుజన నాయకులు పార్స్ కార్యకర్తలు,యువజన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# ప్రభుత్వ భూములు అమ్మడం అంటే తెలంగాణను అమ్మడమే...

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్న విరామ సమయంలో అవడం గ్రామం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆస్తులను అమ్మడం అంటే భావితరాలను ప్రమాదంలో నెట్టివేయడమేనని అన్నారు .రాష్ట్ర రాజధాని హైదరాబాద్ చుట్టూ పక్కల ఉన్న ప్రభుత్వ భూములను అమ్మే ఆలోచన కేసీఆర్ ప్రభుత్వం విరమించుకోవాలని హెచ్చరించారు. ఆస్తులు సృష్టించి ఆదాయం ప్రజలకు పంచడమే అభివృద్ధి అవుతుందని ఆయన అన్నారు.

**టిఎస్ పిఎస్ పై భారత రాష్ట్రపతి చర్యలు తీసుకోవాలి..**

టిఎస్ పి ఎస్ అనేది స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన వ్యవస్థ అని పేపర్ లీకేజీ వ్యవహారంలో భారత రాష్ట్రపతి కలగచేసుకొని టీఎస్ పి ఎస్ ని రద్దు చేయాలని అన్నారు .ఈ వ్యవహారంలో బాధ్యులైన పెద్దలపై సమగ్ర విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇంటింటికి ఉద్యోగం అన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని కనీసం నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. తెలంగాణలో ప్రతి నిరుద్యోగికి నాలుగు సంవత్సరాల క్రితం నుండి లెక్క కట్టి నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశాడు. నిరుద్యోగ భృతి ఇవ్వకుంటే కేసిఆర్ యువతను మోసం చేసినట్లేనని అన్నారు.

**అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది....**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉందని, ఆనాడు చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పథకాలు నేటికి కొనసాగుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని ప్రజలను మోసం చేశాడని, కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన సాగునీటి ప్రాజెక్టులు వ్యవసాయానికి నీళ్లు అందిస్తుంటే ,కేసీఆర్ కమిషన్ల కోసం ప్రాజెక్టుల నిర్మించి ప్రజాధనం దుర్వినియోగం చేశాడని విమర్శించారు. రాష్ట్రంలో పోడు భూముల సమస్య పరిష్కారం కావాల్సి ఉందని అన్నారు . దీనిని పరిష్కరించకుండా అడవులపై ఆదివాసి గిరిజనులకు హక్కు లేదని కేసీఆర్ అనడం సరికాదన్నారు. దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ,మిషన్ భగీరథ ,తాగునీరు తన పర్యటిస్తున్న ప్రాంతాల్లో ఏ ఒక్కరికి అందలేదని అన్నారు. 42 వేల కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ తెచ్చి ప్రజలకు త్రాగునీరు అందించకపోవడం దురదృష్టకరమని అన్నారు .రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రజల సమస్యలు పరిశీలించుకుంటూ అభివృద్ధి సంక్షేమ దిశగా తెలంగాణను ముందుకు తీసుకు వెళ్తామని ఆయన తెలిపారు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో సకల జనుల కల సాకారం అయ్యే విధంగా కాంగ్రెస్ పాలన కొనసాగిస్తుందని , ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలి



జన్నారం, ఏప్రిల్ 01, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పోన్కల్ గ్రామపంచాయతి పరిదిలో అక్కపెల్లిగూడా-2 అంగన్వాడి కేంద్రంలో ఆ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ నాయక్, ఉపాధ్యాయురాలు విజయ పాల్గొని పౌష్టికాహారం తప్పనిసరి తీసుకోవాలని గురించి సూచనలు ఇచ్చారు. శనివారం పోష ణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పోనకల్ సెక్టర్ లోని అక్క పెల్లి గూడా-2 అంగన్వాడి కేంద్రంలో కిశోర బాలికలకు గర్భిణీలకు బాలింతలకు ఆరు నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు ఇబ్బందులు కలవకుండా తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు బరువులు ఎత్తులు జబ్బా చుట్టూ కొలతలు తీయడం 6 నుండి 3 సంవత్సరాలు మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు బరువులు ఎత్తులు అర్హతను బట్టి బహుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు కోడిగుడ్లు పంపిణీ ప్రతిరోజు జరుగుతుందని తెలియజేశారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ప్రతిరోజు అన్నం పెట్టడం జరుగుతుందన్నారు. ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమా పౌష్టికాహారం తల్లిపాల వల్ల బిడ్డ సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అక్కపెల్లిగూడా-2 సరస్వతి, అంగన్వాడీ టీచర్ రాజవ్వ, స్వర్ణలత ఆయాలు, గర్భిణీలు, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలు అవగాహన సదస్సులో పాల్గొన్న యంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు




అశ్వారావుపేట ప్రజాపాలన (ప్రతి నిధి) అశ్వారావుపేట లోని రైతు వేదిక వద్ద ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిరుదాన్యాల అవగాహన సదస్సులో అశ్వారావుపేట యం ఎల్ ఏ మెచ్చా నాగేశ్వరరావు వాటి యొక్క ఉపయోగం లేదు తెలిపారు, ఈ సందర్భంగా అన్ని విధాలుగా ఐసిడిఎస్ సిబ్బందికి మెచ్చా నాగేశ్వరరావు సహకరిస్తున్న సందర్భంగా యం ఎల్ ఏ ను సిబ్బంది శాలువాతో సత్కరించారు.... ఈ సందర్భంగా చిరు దన్యాల ఉపయోగాల గురించి మాట్లాడారు.. అక్కడ ఉన్న చిన్నారులకు వాటర్ బాటిల్స్ అందజేసారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపీఒ రోజా రాణి, సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 01(ప్రజాపాలన, ప్రతినిధి) : ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 6న నిర్వహించనున్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రికలను జెడ్పి చైర్ పర్సన్ కోవ లక్ష్మి, గౌరవ అధ్యక్షులు, జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు తో కలిసి విడుదల చేశారు. ఈ జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని, ఈ సందర్భంగా ఆమె ఆలయ కమిటీని కోరారు. అంతకుముందు ఆలయంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు, గురు స్వామి, జెడ్పిటిసి అరిగేల నాగేశ్వర్ రావు, ఆలయ కమిటీ ప్రముఖులు ధర్మపురి వెంకటేశ్వర్లు, గుండా వెంకటేశ్వర్, పిన్న వివేక్, ఎక్కిరాల శ్రీనివాస్, మురళి గౌడ్, డాక్టర్ రమేష్, గడ్డల వెంకన్న, తుపాకుల వెంకన్న, ప్రకాష్ గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు ఒజ్జేల శిరీష్ శర్మ, తదితర దీక్ష స్వాములు, పాల్గొనగా పత్రికలు విడుదల చేశారు. కేసలాపూర్ వీరాంజనేయుని మహిమను వివరించారు. ఆసిఫాబాద్ లో 1994 నుండి హనుమాన్ దీక్షలను ప్రారంభిస్తున్నట్లు జడ్పిటిసి వివరించారు.

## నష్టపోయిన మొక్కజొన్న పంట పొలాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి తారా దేవి




బోనకల్, ఏప్రిల్ 01 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో పంట నష్టపరిహార పోలాల సర్వే ను శనివారం ప్రత్యేక అధికారి తారాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అకాల వర్షం వలన నేలకొరిగిన మొక్కజొన్న పంటపొలాలను పెట్టుబడులు పెట్టి నష్టపోయిన రైతుల పొలాలను చేస్తున్న సర్వే ను పరిశీలించి పంట నష్టాన్ని సరిగా అంచనా వేసి గుర్తించి తప్పనిసరిగా నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు ఏ ఈ ఓ సాధన, గ్రామ రైతు లు పాల్గొన్నారు.

## 58, 59 క్రింద భూ క్రమబద్ధీకరణకు ఏప్రిల్ 30 వరకు దరఖాస్తులను సమర్పించాలి: జిల్లా కలెక్టర్ హరీష్



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ తేదీ 1 ప్రజాపాలన ప్రతినిధి : జీఓ నెం.58, 59 ద్వారా అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు ఏప్రిల్ ఒకటి నుంచి ఏప్రిల్ 30 వరకు మీ సేవా ద్వారా దరఖాస్తులను సమర్పించాలని జిల్లా కలెక్టర్ హరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58, 59 ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీ కరణకు 2014 జూన్ 02 కటాఫ్ తేదీ ఉండగా, దానిని 2020 జూన్ 02 కు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 17వ తారీఖున ఉత్తర్వుల సంఖ్య 29ను జారీ చేసి, నూతనంగా భూ క్రమబద్దికరణకు దరఖాస్తు లు చేసుకునేందు కు ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 30 వరకు అవకాశం కల్పించిందని, మీ సేవా ద్వారా ఏప్రిల్ 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బాలుర ఉన్నత పాఠశాల రాయికల్లో పోషణ పక్వాడ



రాయికల్, ఏప్రిల్ 01బీ (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో శనివారం రోజున పోషణ పక్వాడ్ లో భాగంగా రోజువారి జాబితా ప్రకారం రాయికల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 'వెల్ బేబీ షో'(ఆరోగ్యవంతమైన పిల్లల ప్రదర్శన) నిర్వహించారు. ప్రదర్శనలో భాగంగా పుట్టిన పిల్లలనుండి 5 సంవత్సరాల పిల్లల వరకు బరువులు, పొడవులు మరియు జబ్బ చుట్టూ కొలతలు చూస్తూ ఇందులో వయసుకు తగినపొడవు,పొడవుకు తగినబరువు ఉన్న పిల్లలకి బహుమతులు అందజేసారు. మరియు తక్కువ బరువులో ఉన్న పిల్లల తల్లితండ్రులకు తగు సలహాలు ఇస్తూ వారికి ఎన్ని నెలలకి ఎంత మోతాదులో ఆహారం పెట్టే విధానం మరియు శుభ్రత గురించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, రాయికల్ మండల అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీలు కనబడుట లేదు



మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 01, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చాక రెండు దఫాలుగా పట్టభద్రుల ఎమ్మెల్సీలు గా గెలిచిన వాణి దేవి, పల్లా రాజేశ్వర్ రెడ్డి కనబడుటలేదని అన్నారు. ఇంతవరకు వారు విద్యార్థి నిరుద్యోగులకు చేసింది ఏమి లేదు వారి వాళ్ల ఎలాంటి న్యాయం జరిగింది లేదని విద్యార్థి నిరుద్యోగుల ఓట్ల తో గెలిచినా అభ్యర్థులు ఇంత వరకు వారి జాడ లేదని కొలువుల కొరకు సంవత్సరాల తరబడి చదువుతుంటే విద్యార్థి నిరుద్యోగుల జీవితాలతో ఆటలడుకుంటూ కమిషన్ కోసం పేపర్ లీకేజీల తో అన్యాయం జరిగిన ఒక పక్క ప్రైవేటు కోచింగ్ సెంటర్ లా దోపిడీ ని తట్టుకోలేక చదవలేక చివరికి చావే దిక్కు అవుతున్న లీకేజీ ల మీద మాట్లాడింది లేదు ఇప్పటికైనా ఏమ్మెల్సీ లు స్పందించక పోతే విద్యార్థి జన సమితి ఆధ్వర్యంలో లక్షల మంది విద్యార్థి నిరుద్యోగులతో కలిసి కార్యాలయలు ముట్టడి ఇస్తామని హెచ్చరించారు.

## ఆర్. ఎస్ 9 సెక్యూరిటీ ఏజెన్సీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి



మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 01, ప్రజాపాలన: ఆర్. ఎస్ 9 సెక్యూరిటీ ఏజెన్సీ ని బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని సిఐటియు ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్గో, బుకింగ్ ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శనివారం రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టి ఎస్ ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేసి అనంతరం అసిస్టెంట్ లేబర్ కమీషనర్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్గో బుకింగ్ సెంటర్ లలో 2022 జూన్ నెలలో ఆర్ ఎస్ 9 ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు పెట్టిస్తానని వాళ్ళ దగ్గర నుంచి రూ. 15 వేల నుండి రూ.40,000 వేల వరకు తీసుకొని ఉద్యోగాలు పెట్టించి, 7 నెలలు గడిచిన వేతనాలు ఇవ్వడం లేదని పీ ఎఫ్, ఈఎస్ఐ కట్ చేయడం లేదని పెండింగ్ వేతనాలు అడిగితే సదరు ఏజెన్సీ కాంట్రాక్టర్ కార్మికులను తొలగిస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నాడని అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పెండింగ్ వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న సదరు ఏజెన్సీ ని బ్లక్ లిస్ట్ లో పెట్టి పెండింగ్ వేతనాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేని యెడల పలు ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పున్నం,సాయి,రేవంత్, వేణు, రవీందర్, సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతోత్సవాలను విజయవంతం చేయండి



చేవెళ్ల ఏప్రిల్ 1, (ప్రజాపాలన):ఈ నెలలో జరిగే మహనీయుల జయంతోత్సవాలను అంబేద్కర్ ప్రజా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని అంబేద్కర్ ప్రజా సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మైలారం సుబ్రహ్మణ్యం కోరారు. భారతదేశ సామాజిక, ఆర్థిక సమానత్వం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయులను స్మరించుకోవాలి అన్నారు. మహనీయుల ఆశల కోసం యువత నిరంతరం కృషి చేయాలని, హక్కుల కోసం పోరాడాలని, సమసమాజ స్థాపనలో కీలకంగా పని చేయాలని అన్నారు. మహనీయుల జీవిత చరిత్రలను ప్రతి ఒక్కరికి తెలియాలి అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి, త్యాగాలను,పోరాటాలను స్ఫూర్తిగా యువత పోరాటంలో భాగం కావాలని కోరారు.

# మోడీ హటావో దేశ్ బచావో..



చేవెళ్ల ఏప్రిల్ 1, (ప్రజాపాలన) :మోడీ హటావో దేశ్ కో బచావో అని, సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు.ఏప్రిల్ 14 నుండి మే 15 వరకు జరిగే ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య కార్య కర్తలకు పిలుపునిచ్చారు.శనివారం నాడు చేవెళ్ల నియోజకవర్గం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో అవినీతి పెట్రేగిపోతున్న దని గౌతమ్ ఆదాన్ని చేసినా కుంభకోణం మునుపెన్నడూ లేని విధంగా ప్రజల సొమ్ము దోచుకుని లక్షల కుంభకోణాన్ని చేశాడని ఆయన విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీల మీద దళిత గిరిజనుల పైన మహిళలపై దాడులు హత్యలు, అత్యాచారాలు అధికం అయ్యాయని దేశం అధోగతి పాలవుతున్నదని అందుకోసమే మోడీని గద్దె దించడం కోసం జరిగే దేశవ్యాపిత కార్యక్రమం మోడీ హటావో దేశం బచావో కార్యక్రమం అని ఆయన తెలిపారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోయాయని వ్యవసాయ రంగం నీరువేర్యమైందని పరిశ్రమలు దివాలా తీశాయని భారత ఆర్థిక వ్యవస్థ కుదేలు అవుతున్నదని అంబానీ ఆదానీలు మాత్రమే దేశంలో బాగుపడ్డారని దేశ ప్రజలంతా దివాలా తీసారని ఆయన తెలిపారు. భవిష్యత్తులో మోడీ అధికారంలో ఉంటే దేశంలో ప్రజల ఆస్తులు కూడా అమ్మకానికి పెడతాడని ఆయన మండిపడ్డారు సిపిఐ ఇంటింటి కార్యక్రమం ఏప్రిల్ 15న నవపేట్ లో ప్రారంభమై మే 15న చేవెళ్లలో ముగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు జంగయ్య తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని మొయినాబాద్ షాబాద్ శంకర్పల్లి చేవెళ్ల రూరల్ గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ కన్వీనర్ కె రామస్వామి కో కన్వీనర్లు ఎం ప్రభు లింగం గోపాల్ రెడ్డి చేవెళ్ల మండల కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్ జిల్లా ఏఐకేఎస్ ఉపాధ్యక్షుడు సుభాన్ రెడ్డి శంకర్పల్లి కార్యదర్శి సుధీర్ మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ చేవెళ్ల మండల సహాయ కార్యదర్శి ఎం డి మక్బుల్ మండల సీనియర్ నాయకులు శౌరీలు మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల మాధవి విజయమ్మ మీనాక్షి ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి శివయ్య శ్రీను రామచంద్రయ్య బి కే ఎం యు మండల కార్యదర్శి మల్లేష్ ఉప సర్పంచ్ రఘురాం పాల్గొన్నారు.

## ఉప్పల్లో ఐపీఎల్ టీ20 మ్యాచ్‌లకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రత






మేడిపల్లి, ఏప్రిల్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో 02-04-2023 నుండి 18-05-2023 వరకు నిర్వహించే టాటా ఐపిఎల్ టీ 20 మ్యాచ్లకు కట్టుదిట్టమైన భద్రత చర్యలను చేపట్టామని రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌవాన్ తెలిపారు. ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ స్టేడియంలో సుమారు 40 వేల సీటింగ్ కెపాసిటీ ఉందని, మ్యాచ్ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు సజావుగా సాగేందుకు ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో అపూర్వమైన చర్యలు చేపట్టామని తెలిపారు. ఆటగాళ్లు మరియు ప్రేక్షకుల భద్రత మరియు భద్రత కోసం, బందోబస్తు కోసం 1500 మంది పోలీసులతో వివిధ విభాగాలతో సమన్వయంతో విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లు చేశామని చెప్పారు. గేట్ నెం.1 ఆటగాళ్లకు మాత్రమే, ఇతరులకు అనుమతి లేదని, ప్రేక్షకులు వారి టిక్కెట్టు ప్రకారం గేట్ల ద్వారా అనుమతిస్తారన్నారు. స్టేడియం మరియు చుట్టుపక్కల, వాహన తనిఖీ కేంద్రాల వద్ద స్థలాలు, స్టేడియంలోని మొత్తం ప్రాంతాన్ని కవర్ చేయడానికి పార్కింగ్ స్థలాలు, మార్గం మరియు పార్కింగ్ ప్రాంతాలతో సహా మొత్తం 340 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బీడీ టీమ్‌ల సహాయంతో విధ్వంసక నిరోధక తనిఖీలు మ్యాచ్ పూర్తయ్యే వరకు 24 గంటలు కొనసాగుతాయి. ల్యాప్‌టాప్‌లు, బ్యానర్‌లు, వాటర్ బాటిళ్లు, కెమెరాలు, సిగరెట్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు అగ్గిపెట్టె, లైటర్లు, పదునైన మెటల్/ప్లాస్టిక్ వస్తువులు, బైనాక్యులర్లు, రాసే పెన్నులు,బ్యాటరీలు, హెల్మెట్‌లు, పెర్ఫ్యూమ్‌లు, బ్యాగ్‌లు, బయట తినుబండారాలను స్టేడియంలోనికి అనుమతించబడవని తెలిపారు. మహిళలపై ఈవ్ టీజింగ్‌ను నియంత్రించేందుకు ప్రత్యేక షీ టీమ్స్ యాంటీ-ఈవ్ టీజింగ్ టీం ఏర్పాటు చేయబడింది. జెన్‌ప్యాక్ట్ నుండి ఉప్పల్ రింగ్ రోడ్డు మరియు ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి విశాల్ మార్ట్, రామంతపూర్ వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా వాహనాలను పార్క్ చేయడానికి ప్రేక్షకులకు అనుమతి లేదు మరియు వాహనాలు టీఎస్ఐఐసి పార్కింగ్ ప్రాంతాలలో పేర్కొన్న ప్రదేశాలలో మాత్రమే పార్క్ చేసుకోవాలని తెలిపారు. మ్యాచ్‌లకు 2 గంటల ముందు నుండి ప్రేక్షకులను స్టేడియంలోకి అనుమతిస్తారని తెలిపారు. మెట్రో రైలు అధికారులు ప్రేక్షకుల కోసం తమ సమయాన్ని రాత్రి 1 వరకు పొడిగించారు మరియు స్టేడియంకు సమీపంలో ఉన్నందున ప్రేక్షకులు మెట్రో సేవలను ఉపయోగించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అడిషనల్ కమిషనర్ సత్యనారాయణ, ట్రాఫిక్ డిసిపి మహంతి, మల్కాజ్గిరి డిసిపి జానకి, ఏసీపీలు నరేష్ రెడ్డి, శ్రీనివాస్, సీఐ గోవిందరెడ్డి పాల్గొన్నారు.

## బూరుగుడ ఆంజనేయ దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలి:

### యువ జిల్లా నాయకుడు ఆవిడపు ప్రణయ్



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 01 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఆసిఫాబాద్ మండలంలోని బూరుగుడ గ్రామంలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం, దాతలు, ముందుకు వచ్చి కృషి చేయాలని యువ నాయకుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ అన్నారు. శనివారం ఆయన ఆలయానికి వెళ్లి ఆలయానికి రెండు సీలింగ్ ఫ్యాన్ లను ఆలయ పూజారి గాజుల రంగయ్య స్వామికి అందజేశారు. బూరుగుడా ఆంజనేయస్వామి దేవాలయం నందు ప్రతి ఏటా హనుమాన్ స్వాముల మాలాధారణ పెరగడంతో వారి సౌకర్యార్థం ఒక హాల్ నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు వచ్చి హాల్ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గాజుల రంగయ్య స్వామి, నాయకులు (స్వాములు) గడ్డల ప్రణయ్, సైదం నాగరాజు, సాగర్, ప్రశాంత్, పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా పోటీలకు జిల్లా వాసి ఎంపిక



జన్నారం, ఏప్రిల్ 01, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం మన్మథబాద్ గ్రామానికి చెందిన దుర్గం వినోద్ కుమార్ అంతర్జాతీయ యోగా పోటీలకు ఎంపికయ్యాడని, తెలంగాణ యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మనోహర్ తెలిపారు. శనివారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్చి 25 నుంచి 28 వరకు రాజస్థాన్ లోని పాలి జిల్లాల్లో జరిగినటువంటి జాతీయస్థాయి యోగ పోటీలలో పాల్గొన్నారు. ఆ జాతీయస్థాయి పోటీలలో యోగ పోటీలలో పాల్గొని కాస్య (కంచు) పథకం సాధించారన్నారు. జాతీయస్థాయి యోగా పోటీలలో గెలుపొంది, అంతర్జాతీయ యోగ పోటీలకు అర్హత సాధించారన్నారు. అంతర్జాతీయ యోగా పోటీలకు ఎంపికైన వినోద్ కుమార్ ను జెడ్పిటిసి ఎర్రచంద్రశేఖర్, ఎంపీపీ మాదాడి సరోజన, వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు జాడి గంగాధర్, గ్రామస్తులు, మండల నాయకులు, వినోద్ కుమార్ ను అభినందించారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు: ఎర్రుపాలెం ఎస్సై ఎం సురేష్



ఎరుపాలెం, ఏప్రిల్ 1 ప్రజా పాలన ప్రతినిధి: ఎర్రుపాలెం మండలంలో వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడవరాదని ఎర్రుపాలెం ఎస్సై ఎం సురేష్ తెలియజేశారు. ఈ భూమిపై మరో జన్మ పొందటానికి తల్లి గర్భంలో 9 నెలలు వేచి చూడాలి,నడవడానికి 2 సంవత్సరాలు,స్కూలుకి వెళ్లడానికి 3 సంవత్సరాలు, ఓటు హక్కు కై 18 సంవత్సరాలు,ఉద్యోగం కోసం 25 సంవత్సరాలు, పెళ్లి కోసం 25 నుండి 30 సంవత్సరాలు ఇలా ఎన్నో సందర్భాలలో (వెయిట్) వేచి ఉంటాము. ఓవర్ టెక్ చేసే సమయంలో, వాహనాలు నడుపుతున్నప్పుడు, 30 సెకండ్లు కూడా ఆగలేక పోతున్నాము.తరువాత తప్పిపోయి ఏమన్నా యాక్సిడెంట్ అయితే హాస్పటల్లో గంటలు, రోజులు, వారాలు, నెలలు, అవసరమైతే సంవత్సరాలు కూడా కోలుకో లేని పరిస్థితి ఏర్పడుతుందని,కొన్ని సెకండ్ల గడబిడ ఎంత భయంకరమైన పరిమాణాలు ఎదుర్కొంటున్నారు ఆలోచించండనీ,ముందు వెళ్లేవాడు వెళ్ళని, వెనకాల హాయిగా వెళ్ళిపో,దయచేసి సరైన వేగం, సరైన దిశలో ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ... హెల్మెట్ వాడుతూ... వాహనాలు నియంత్రణలో ఉంచుకొని నడపండి. మరియు సురక్షితంగా మీ గమ్యాన్ని చేరుకోండనీ. తెలియపరిచారు.మీకోసం, మీ యొక్క కుటుంబ సభ్యులు, పిల్లలు మీ ఇంటి వద్ద ఎదురు చూస్తుంటారని సరైన సమయంలో జాగ్రత్త పాటించి మీ కుటుంబం కోసం తగు జాగ్రత్త తీసుకోవాలని వాహనదారులకు ఎస్సై సురేష్ తెలిపారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 02, ఏప్రిల్ 2023

# గ్రామీణ ఉపాధి హామీ పథకం గొంతు నులమొద్దు

ఈ పథకంలో ఈ ఏడాది సగటు పనిదినాల సంఖ్య కేవలం 47 మాత్రమే. కనీసం ఏడాదిలో వంద రోజులు పని కల్పించాలని చట్టం పేర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం పని కల్పించింది అందులో సగం కూడా లేదు. ప్రాణాంతకంగా మారిన ఈ ఆంక్షలకు తోడు, తక్కువ వేతనాలు. అది కూడా సమయానికి సరిగా అందని వేతనాలు, డిజిటల్ అడ్డంకులు, సరిపడా పని దినాలు లేకపోవడం...ఇవన్నీ కలిసి ఈ పథకం కింద పని దొరకబుచ్చుకుంటున్న కుటుంబాల సంఖ్య తగ్గిపోవడానికి దారితీసింది.మోడీ ప్రభుత్వం 2014లో ఏర్పడినప్పటి నుండి గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్) గొంతు నులివేందుకు ఏదో రకంగా ప్రయత్నిస్తూనే వుంది. ఆర్థిక వ్యవస్థ మరింత 'సమర్థవంతంగా', 'ఉత్పాదకంగా' పని చేసేలా మార్గనిర్దేశనం చేయాలంటే ప్రైవేటు రంగాన్ని అనుమతించాలని, అందుకుగాను ప్రభుత్వ వ్యయంలో కోత పెట్టాలని నయా ఉదారవాద సిద్ధాంతం పేర్కొంటున్నది. దీనికి కట్టుబడిన మోడీ ప్రభుత్వం క్రమం తప్పకుండా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో సహా వివిధ సంక్షేమ పథకాలకు బడ్జెట్ కేటాయింపుల్లో కోత పెడుతూ వస్తోంది. అంతేకాకుండా పథకాల గొంతు నులివేందుకు ఇతర మోసపూరిత చర్యలను కూడా చేపడుతోంది. ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ విషయానికి వస్తే, 2022-23 సంవత్సరానికి బడ్జెట్‌లో రూ.73 వేల కోట్లు కేటాయింపులు జరపాలని ప్రతిపాదించబడింది. కానీ, వాస్తవానికి రూ.89,400 కోట్లు ఖర్చు చేసి వుంటారని అంచనా. అంతకు ముందు సంవత్సరం 2021-22లో ఖర్చు పెట్టిన రూ.98,467.85 కోట్లలో దాదాపు పది శాతం తక్కువ. అయితే 2023-24 బడ్జెట్‌లో కేవలం రూ.60 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. గతేడాది సవరించిన అంచనా కేటాయింపులో ఏకంగా 33 శాతం కోత పెట్టారు.ప్రభుత్వం ఈ పథకానికి కేటాయింపులు తగ్గించడం ఒక్కటే కాదు. పలురకాల కొర్రీలు పెడుతోంది. ఈ ఏడాది జనవరిలో, ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ కార్మికులు తప్పనిసరిగా అటెండెన్స్ (హాజరు) నమోదు చేయాలంటూ నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీస్ (ఎన్.ఎం.ఎం.ఎస్) పేరుతో మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. దీంతో దేశవ్యాప్తంగా పని ప్రదేశాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఇంటర్‌నెట్ కనెక్టివిటీ సరిగా లేకపోవడంతో కార్మికులు తమ హాజరును నమోదు చేయడం కోసమే గంటల తరబడి ప్రయాస పడాల్సి వస్తోంది. హాజరు పడకపోతే, ఆ రోజుకు వారి వేతనం నష్టపోతారు కాబట్టి ఇది వారికి జీవన్మరణ సమస్యగా మారింది. పథకంలో జరుగుతున్న మోసాన్ని ఎదుర్కొనడానికంటూ ఈ తరహా హైటెక్ చర్యలను కార్మికులపై బలవంతంగా రుద్దడం ప్రభుత్వ కుట్ర మినహా మరొకటి కాదు. పిడిఎస్ పంపిణీలో కూడా గతంలో ఇదే పద్ధతిని రుద్దారు. ప్రభుత్వ పాఠశాల టీచర్ల హాజరు విషయంలోనూ ఇలాగే చేశారు. వీటన్నిటివల్లా ప్రజలకు గందరగోళ, విచారకర పర్యవసానాలే కలుగుతున్నాయి. కనెక్టివిటీ సమస్యలతో పాటుగా ఆధార్ సరిపోలడం లేదని, బ్యాంక్ ఖాతా నెంబరు కలవడం లేదని, చేతి వేళ్ళ గుర్తులు పడడం లేదని, ఇంకా ఇలాగే అనేక సమస్యల కారణంగా పిడిఎస్ రేషన్ వేలాది మందికి అందకుండా పోయింది. ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ కార్మికులు సైతం ఇలాంటి సమస్యలనే ఎదుర్కొంటున్నారు. ఇటువంటి నిబంధనల కారణంగా కార్మికులు పని కోసం ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ను ఆశ్రయించడం తగ్గిపోతున్నది. వేతనాల్లో నిరంతరం జరుగుతున్న జాప్యం కార్మికులకు ఎదురవుతున్న మరో సమస్య. ఒకోసారి అనుమతించిన 15 రోజుల వెసులుబాటును కూడా మించి జాప్యం జరుగుతోంది. ప్రస్తుత సంవత్సరంలో 15 అంతకుమించి రోజుల జాప్యం తర్వాత రూ.3630 కోట్ల వేతనాలు చెల్లించారు. ఇంకా రూ.1010 కోట్ల వేతనాలు పెండింగ్‌లో వున్నాయని ప్రభుత్వ డేటా పేర్కొంటోంది. చాలా తక్కువ కూలికి పనిచేసే కార్మికులకు ఈ స్థాయిలో ఇలా వేతనాలు పెండింగ్‌లో పెట్టడమనేది ఏ మాత్రమూ సహించరాని విషయం. దీంతో వారు తరచుగా తక్షణమే డబ్బులు చేతికి అందివచ్చే పనులను ఎంచుకుంటున్నారు. ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ వేతనాల కన్నా తక్కువే వచ్చినా వారు దానికే మొగ్గు చూపుతున్నారు. ఈలోగా ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం వేతనాలను 2 నుండి 10 శాతం మధ్య పెంచుతున్నట్లు చాలా అట్టహాసంగా ప్రకటించింది. అంటే రోజుకు రూ.7 నుండి రూ. 26 వరకు పెరుగుతాయి. గత అనేక మాసాలుగా ద్రవ్యోల్బణం 6-8 శాతం మధ్యలో వుంది. ఆహార ద్రవ్యోల్బణం ఇంకా ఎక్కువగా 8-10 శాతం మధ్య వుంది. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఈ అధిక ద్రవ్యోల్బణం తగ్గుతుందని విశ్వసించడానికి ఒక్క కారణం కూడా కనిపించడం లేదు. ఇక కార్మికుల వేతనాల పెంపు అమలు కూడా రాబోయే ఆర్థిక సంవత్సరం నుండే. వాస్తవానికి, వ్యవసాయ కార్మికులకు అలాగే వ్యవసాయేతర కార్మికులకు ప్రస్తుతమున్న వేతనాల రేట్ల కన్నా ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ వేతనాలు చాలా తక్కువగా వున్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పనులకు సంబంధించి సగటు దినసరి వేతనం కేవలం రూ.217.87. అదే సమయంలో పురుష వ్యవసాయ కార్మికులకు రూ.349.77 అని ఆర్‌బిఐ పేర్కొంది. అలాగే ఈ పథకంలో ఈ ఏడాది సగటు పనిదినాల సంఖ్య కేవలం 47 మాత్రమే. కనీసం ఏడాదిలో వంద రోజులు పని కల్పించాలని చట్టం పేర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం పని కల్పించింది అందులో సగం కూడా లేదు. ప్రాణాంతకంగా మారిన ఈ ఆంక్షలకు తోడు, తక్కువ వేతనాలు. అది కూడా సమయానికి సరిగా అందని వేతనాలు, డిజిటల్ అడ్డంకులు, సరిపడా పని దినాలు లేకపోవడం...ఇవన్నీ కలిసి ఈ పథకం కింద పని దొరకబుచ్చుకుంటున్న కుటుంబాల సంఖ్య తగ్గిపోవడానికి దారితీసింది.అధికారిక సమాచారం ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ పథకం కింద పని దొరికిన వారు 8.6 కోట్ల మంది వుండగా, గతేడాది ఈ సంఖ్య 10.6 కోట్లుగా వుంది. అంటే గతేడాది కన్నా 2 కోట్లు (దాదాపు 20 శాతం) తగ్గింది. పైగా ఈ పథకంలో పని కోసం దరఖాస్తు చేసుకున్న దాదాపు 1.6 కోట్ల మంది కార్మికులు తర్వాత పని లోకి వెళ్లకుండా వెనుదిరిగారు. అలాంటి వారిని పరిగణన లోకి తీసుకోకుండా వేసిన లెక్క ఇది.తక్కువ వేతనాలు, సరిపడా పని దినాలు లేకపోయినా ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ అనేది కోట్లాదిమంది కుటుంబాలకు జీవనాధారంగా వుంది. ఈ పథకంలో ఇచ్చేది అతి తక్కువ వేతనాలే అయినప్పటికీ అవే వారికి ఎంతో విలువైనవి. ఎందుకంటే దేశంలో ఎలాంటి ఉపాధి అవకాశాలు లేవు. పైగా పెరుగుతున్న ధరలు కుటుంబాల బడ్జెట్‌ను ధ్వంసం చేస్తున్నాయి. ఫలితంగా ఆర్థిక సంక్షోభమనేది ఎడతెగకుండా వుంది. వేతనాలు, పని దినాలు పెంచుతూ, పట్టణ ప్రాంతాలకు కూడా విస్తరిస్తూ, ఉపాధి హామీ పథకాన్ని మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఇప్పుడు నెలకొంది. దీనితో పిల్లికి చెలగాటం, ఎలకకు ప్రాణ సంకటంగా మారిన ఆటకు అంతం పలకాలి.

# కుల వివక్షను నిరసించిన 'మాలపిల్ల'




కరడు గట్టిన అగ్రవర్ణాల పెత్తనం కొనసాగుతున్న సమయంలో గూడవల్లి రామబ్రహ్మం ఈ 'మాలపిల్ల' చలన చిత్రం తీయడమన్నది గొప్ప సంచలనం! అది కూడా తెలుగు చలన చిత్ర నిర్మాణ ప్రారంభ దశలోనే తీయడం ఆశ్చర్యం కలిగించే విషయం. మనువాదుల ప్రభావంలో కొట్టుకుపోయిన దర్శక నిర్మాతలు, రచయితలు, కవులు సమాజాన్ని వెనక్కి నడిపించే చలన చిత్రాలు ఇప్పటికీ తీస్తున్నారు. మానవ హక్కుల్ని దెబ్బతీసే హింస, దౌర్జన్యాలు ఇప్పటికీ ప్రదర్శిస్తున్నారు. వీరంతా-85 ఏళ్ల క్రితమే మాలపిల్లను ఎంతో ధైర్యంగా చిత్రీకరించి ఘన విజయం సాధించిన గూడవల్లి రామబ్రహ్మం నుంచి ఎంతో నేర్చుకోవాల్సి ఉంది! కనీసం తామెంత వెనకబడి ఉన్నామన్నది ఆత్మవిమర్శ చేసుకోవాలి.తెలుగులో న్యూ సినిమా మూవ్‌మెంట్ ఇటీవలి కాలంలో మొదలైందని కొందరు అపోహపడొచ్చు. కానీ, అది నిజం కాదు. తెలుగు చిత్రాలు ప్రారంభమైన తొలిదశలోనే గూడవల్లి రామబ్రహ్మం ఆ పనికి శ్రీకారం చుట్టారు. 'భక్తప్రహ్లాద' వంటి పౌరాణికాలు ఒకవైపు నిర్మాణమవుతూ ఉంటే, జాతిని చైతన్యపరచడానికి మరోవైపు రామబ్రహ్మం కంకణం కట్టుకున్నారు. అంటరానితనం అడుగంటాలని, కుల వ్యవస్థను కూకటివేళ్ళతో పెళ్ళగించి వేయాలని ఒక మహోన్నతమైన సంస్కరణ వాదంతో రూపొందించిన చిత్రం 'మాలపిల్ల!' బ్రాహ్మణాధిక్యత గల అలనాటి సమాజంలో మాలల దుస్థితి ఎలుగెత్తి చెప్పడమే కాకుండా, ఇతర కులాలవారు వారిని పెళ్ళాడి వారిని మనుషులుగా గుర్తించాలని కూడా ఆ చిత్రం సూచించింది. పైగా, మనుషులంతా ఒక్కటేనన్న సందేశాన్నిచ్చింది. తెలుగులో వెలువడ్డ మొదటి సాంఘిక చిత్రం-'ప్రేమ విజయం'. అది 1936లో వెలువడింది. కాని, విజయవంతం కాలేదు. రెండు సంవత్సరాల తర్వాత 1938లో వచ్చిన 'మాలపిల్ల' సామాజిక సంస్కరణకు ఉద్దేశించి వెలువడింది. ఆ చిత్రం తెలుగువారినే కాకుండా తమిళులను కూడా విశేషంగా ఆకర్షించింది. అవి భారత స్వాతంత్ర్యం కోసం అహింసా పద్ధతిలో పోరాటాలు సాగుతున్న రోజులు. సహాయ నిరాకరణోద్యమం, సత్యాగ్రహం నిత్యజీవితంలో భాగమైన రోజులు. ఆ రోజుల్ని, ఆనాటి సమకాలీన సాంఘిక పరిస్థితుల్ని యథాతథంగా చిత్తశుద్ధితో విప్లవ స్ఫూర్తితో ఆ చలనచిత్రాన్ని చిత్రీకరించారు గూడవల్లి రామబ్రహ్మం. "లేరా లేరా నిద్దుర మానర హరిజన వీర కుమారా / మానవులే నిను మాల మాలయని దూరము చేసిరి కదా?" అనే పాటతో చిత్రం ప్రారంభమవుతుంది. కళ్యాణపురం అనే కుగ్రామంలో గాంధీజీ అభిమానులు సమావేశం ఏర్పాటు చేస్తారు. జనం తండోపతండాలుగా దానికి వెళుతుంటారు. అందులో ఓ హరిజనుడు గొడుగు వేసుకుని వెళ్ళడం బ్రాహ్మణ పెద్దలకు నచ్చదు. పిలిచి, దుర్భాషలాడి చెప్పుతో కొడతారు. హరిజనుల్లో చలనం కలుగుతుంది. గాంధీజీ బోధనలతో ప్రభావితులై, బ్రాహ్మణాధిక్యతను సహించలేక - ఆలయ ప్రవేశాన్ని కోరుతున్న హరిజనుల్లో అసహనం పెల్లుబుకుతుంది. "పావనమౌ నీ గుడిలో పాదము పెట్టగనిమ్ము హరా / మహదేవ్, జై మహదేవ్, జై మహదేవ్" - అని ప్రార్థిస్తారు. తలుపులు తోసుకుని ఆలయంలోకి వెళ్లడానికి ప్రయత్నిస్తారు. సనాతనవాది ఆలయ ధర్మకర్త మేడిచర్ల సుందర రామశాస్త్రికి విషయం తెలుస్తుంది. ''మాలలు దేవాలయం అపవిత్రం చేస్తుంటే ఊరుకోవడమేనా ఛీ- బ్రాహ్మణులమై పుట్టి ఏం ప్రయోజనం?" - అని తన వాళ్ళను దూషిస్తాడు. "మీలో బ్రాహ్మణ రక్తం లేదూ?" అని ప్రశ్నిస్తాడు. సత్య దృష్టితో, దౌర్జన్యరహితంగా బ్రాహ్మణుల కళ్ళు తెరిపించాలని గాంధేయవాది చౌదరి హరిజనులకు సర్ది చెపుతుంటాడు. సమాధాన పరుస్తుంటాడు. కానీ, మరొక వైపు బ్రాహ్మణులు తమను తాము పొగడుకుంటూ ఉంటారు. "పికిలి పిట్ట, పేడ పురుగు ఒకటే అవుతుందా? సింహం, చీమ ఒకటే అవుతాయా?" - అని ప్రశ్నిస్తుంటారు. తమను తాము ఉన్నతంగా ఊహించుకుంటూ ఉంటారు. అంతే కాదు, పంచములు ఆదివానులయ్యారనీ, వారే నేడు హరిజనులయ్యారని రేపు ఇంకా ఏం కాబోతారోనని రామశాస్త్రి హేళన చేస్తాడు. కిన్నెరలు, కింపురుషులు, బ్రహ్మరుషులు అవుతారేమోనని గేలి చేస్తాడు. అవసరమైతే బ్రాహ్మణులూ క్షాత్రం పూనగలరని హెచ్చరిస్తాడు. యుగయుగాలుగా తమదై ఉన్న ఈ తాత్విక సంపదను పరులకు ఎంత మాత్రమూ అంటగట్టబోమని స్పష్టం చేస్తాడు. అంతే కాదు, చెరువు నీళ్ళు హరిజనుల గూడేనికి పోకుండా కట్టుదిట్టం చేస్తాడు.జీవుల గురించి, జీవుల ప్రత్యేకతల గూర్చి మొత్తానికి మొత్తంగా జీవ పరిణామం గురించి ప్రాథమిక అవగాహన లేనివారే సింహం, చీమ ఒకటి అవుతాయా? అని ప్రశ్నిస్తారు. కిన్నెరలు, కింపురుషులు వంటి వారు నిజంగా ఉండరని అవన్నీ మనువాదుల కల్పనలని తెలుసుకోని వారు అజ్ఞానంగానే ప్రశ్నలు కురిపిస్తారు. ఏమైనా తోటి మనుషులకు నీళ్ళు అందకుండా చేయడం ఎంతటి మూర్ఖత్వం? అగ్రవర్ణాల ఆధిపత్యం కొనసాగుతున్న రోజుల్లో అలా జరిగింది గానీ, ఈ ఆధునిక యుగంలోనైతే అది శిక్ష విధించాల్సిన నేరం ! కరడు గట్టిన అగ్రవర్ణాల పెత్తనం కొనసాగుతున్న సమయంలో గూడవల్లి రామబ్రహ్మం ఈ 'మాలపిల్ల' చలన చిత్రం తీయడమన్నది గొప్ప సంచలనం! అది కూడా తెలుగు చలన చిత్ర నిర్మాణ ప్రారంభ దశలోనే తీయడం ఆశ్చర్యం కలిగించే విషయం. మనువాదుల ప్రభావంలో కొట్టుకుపోయిన దర్శక నిర్మాతలు, రచయితలు, కవులు సమాజాన్ని వెనక్కి నడిపించే చలన చిత్రాలు ఇప్పటికీ తీస్తున్నారు. మానవ హక్కుల్ని దెబ్బతీసే హింస, దౌర్జన్యాలు ఇప్పటికీ ప్రదర్శిస్తున్నారు. వీరంతా-85 ఏళ్ల క్రితమే మాలపిల్లను ఎంతో ధైర్యంగా చిత్రీకరించి ఘన విజయం సాధించిన గూడవల్లి రామబ్రహ్మం నుంచి ఎంతో నేర్చుకోవాల్సి ఉంది! కనీసం తామెంత వెనకబడి ఉన్నామన్నది ఆత్మవిమర్శ చేసుకోవాలి.సరే-మళ్ళీ నాటి 'మాలపిల్ల' చలన చిత్రానికి సంబంధించిన విషయంలోకి వద్దాం! గాంధీ గారి మనుషులు ఒకవైపు హరిజనులకు నీరు సరఫరా చేస్తూ, మరోవైపు బ్రాహ్మణ వర్గానికి నచ్చజెప్పడానికి ప్రయత్నిస్తుంటారు. గాంధేయవాది అయిన చౌదరి హరిజనులను రెచ్చగొడుతున్నాడని అపార్థం చేసుకుంటారు- బ్రాహ్మణులు! అద్దెకు ఉంటున్న ఆయన్ని ఇల్లు ఖాళీ చేయించి, వీధిన పడేస్తారు. ఆయన ధైర్యం కోల్పోకుండా 'మాలలు మాత్రం మనుషులు కారా?' అనుకుని వెళ్ళి మాలగూడెంలో బస చేస్తాడు. అంతే కాదు, వారిని సంఘటిత పరుస్తాడు. బ్రాహ్మణవర్గం దిగి వచ్చేదాకా సమ్మెకట్టి- సహాయ నిరాకరణోద్యమం కొనసాగించాలని ఉద్బోధిస్తాడు. కార్యకర్తలంతా కలిసి 'కూలీలందరూ ఏకం కావాలిరా' అని సమ్మె పాట పాడుతారు. ఆలయ ధర్మకర్త సుందర రామశాస్త్రి కొడుకు నాగరాజు ఉన్నత విద్యా భ్యాసం చేసి వస్తాడు. గాంధీయిజం వంటబట్టించుకుంటాడు. అందుకు సంబంధించిన సమావేశాలకు వెళుతుంటాడు. అభ్యుదయ వాదిగా మారతాడు. సాయంత్రాలు ఆ ఊళ్ళో ఉన్న కొండపైకి వెళుతుంటాడు. అలా ఒక రోజు కొండ మీద తిరుగుతుండగా అక్కడ ఒక అమ్మాయిని చూస్తాడు. ప్రేమలో పడతాడు. ఆమె పేరు చంపాలత అనీ, ఆమె ఒక మాలపిల్ల అని తెలుసుకుంటాడు. తన చాదస్తపు తండ్రి లాగా అసహ్యించుకోకుండా హృదయ పూర్వకంగా అంగీకరిస్తాడు. ఆమెతో దేశాంతరం పారిపోయి పెళ్ళి చేసుకుని, మంచి ఉద్యోగంలో స్థిరపడతాడు. పనికిరాని సంప్రదాయాలను దరిచేరనీయకుండా ఆధునికంగా జీవిస్తుంటాడు. తన కొడుకు ఆ విధంగా చేయగలడనీ సుందర రామశాస్త్రి ఏ మాత్రం ఊహించడు. ఆయనా, ఆయన భార్యా కృంగిపోతారు. దేశంలో త్వరితగతిన చోటు చేసుకుంటున్న మార్పులు వారు జీర్ణించుకోలేరు. కానీ, క్రమ క్రమంగా వారిలో కూడా మార్పు వస్తుంది. చిత్రాంతంలో హరిజనులు కూడా మనుషులేనని సుందర రామశాస్త్రి గుర్తించి వారి ఆలయ ప్రవేశానికి ముహూర్తం నిశ్చయిస్తాడు. ఆ వార్త ఆనాటి తెలుగు ప్రముఖ దినపత్రిక 'ఆంధ్రపత్రిక'లో చదివిన కొడుకు, కోడలు-ఆ ముహూర్తానికి కలకత్తా నుండి తిరిగివస్తారు. ఛాందస భావాలు గల సుందర రామశాస్త్రిగా డాక్టర్ గోవింద రాజుల సుబ్బారావు, కొడుకు నాగరాజుగా గాలి వెంకటేశ్వరరావు, మాలపిల్ల చంపాలతగా ఆనాటి అందాల తార కాంచనమాల నటించారు. బసవరాజు అప్పారావు గేయాల హక్కులన్నీ కొనేసి, గూడవల్లి రామబ్రహ్మం ఈ చిత్రంలో వాడుకున్నారు. "కొల్లాయి గట్టితే నేమి మా గాంధీ మాలడై తిరిగితేనేమి?", "నల్లవాడే గొల్ల పిల్లవాడే" వంటివే కాక, ఇంకా మిగతా పాటలన్నీ తాతాజీ -అంటే తాపీ ధర్మారావు రాసినవి. అంతే కాదు, చిత్రానికి సంభాషణలు సమకూర్చింది కూడా ఆయనే! తాపీవారి పేరు వినగానే చాలా మందికి 'దేవాలయం మీద బూతుబొమ్మలెందుకు?' 'ఇనుప కచ్చడాలు' 'పెళ్లి-దాని పుట్టు పూర్వోత్తరాలు' వంటి ఆయన పుస్తకాలు గుర్తుకు వస్తాయి. ఆ పుస్తకాల పేర్లు తెలియని ఈ కాలపు యువతీ యువకులు ఎవరైనా ఉంటే, సంపాదించి చదవడం మేలు. ఇకపోతే ఈ మాలపిల్ల చిత్రానికి కథను సమకూర్చింది మరో గొప్ప రచయిత గుడిపాటి వెంకటాచలం. శ్రీశ్రీ మహాప్రస్థానానికి ముందుమాట రాసినవాడు. మైదానం, దైవమిచ్చిన భార్య, ప్రేమలేఖలు, మ్యూజింగ్స్ వంటి ఎన్నో రచనలు చేసిన ఆయన, ఎన్నో వ్యంగ్య నాటికలు కూడా రాశాడు. 'హరిశ్చంద్ర' నాటికలో ఒక సీను ఉంటుంది - అందులో... భార్యను వేలం వేసి అమ్ముతున్న హరిశ్చంద్రుడినికి పిచ్చి పట్టిందని, ప్రజలంతా గుమిగూడి అతణ్ణి కట్టేసి తంతారు! ఈ ఒక్క దృశ్యంతో చలం ఆలోచనా ధోరణి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. చల్లపల్లి మహారాజా, గూడవల్లి రామబ్రహ్మం, యార్లగడ్డ శివరామ ప్రసాద్ నిర్మాతలు కాగా...భీమవరపు నరసింహారావు సంగీతం సమకూర్చారు. ఆనాటి పాత పాటలు చూడాలన్న అభిరుచి ఉన్నవారు యూట్యూబ్‌లో చూడొచ్చు. నాటి సామాజిక పరిస్థితులు, వాతావరణం కనిపిస్తాయి. సంకల్పం-బలంగా ఉంటే, ఎవరైనా ఎంతటి పనైనా చెయ్యొచ్చు. అందుకు గూడవల్లి రామబ్రహ్మమే గొప్ప ఉదాహరణ! ఆయన ఆనాటి ప్రసిద్ధ పత్రికా రచయిత మాత్రమే. జమీందారో లేక ఫిల్మ్ ప్రొడక్షన్‌లో పెద్ద అనుభవమున్న వాడో కాదు. అయినా, నాటి సమాజాన్ని తన శక్తిమేరకు సంస్కరించాలని 'మాలపిల్ల', 'రైతుబిడ్డ' వంటి ప్రయోజనకరమైన చలన చిత్రాల్ని రూపొందించాడు. ఆ ప్రయత్నం తక్కువదా?

## ఏమిటో ఈ మనుషులు !

ప్రాణం లేని
పసుపు, కుంకుమ పూసిన
రాయి కనిపిస్తే చాలు
పొర్లుదండాలు పెట్టేస్తారు
ప్రాణం ఉన్న
మానవత్వపు మనుషులకు
ఒక దండం కూడా పెట్టరు
ఏమిటో ఈ మనుషులు !

తప్ప తాగి మత్తులో
రోడ్డుకు అడ్డంగా పడుకున్న
తాగుబోతుల మొహంపై
నీళ్ళు చల్లి లేవకొడతారు
రోడ్డు ప్రమాదంలో
కొట్టు మిట్టాడే మనుషులను
కాపాడే ప్రయత్నం చేయరు
ఏమిటో ఈ మనుషులు !

పాములు గుడ్డు, పాలు తాగవని
తెలిసి పుట్టలో పోసి
ఉక్కిరి బిక్కిరి చేస్తారు
పౌష్టికాహార లోపం ఉన్న
అనాథ వీధి బాలలకు
ఒక అన్నం ముద్ద పెట్టరు
ఏమిటో ఈ మనుషులు !

కాళ్ళరిగేలా పాదయాత్ర చేసి
వెంకన్న గుడి మెట్లెక్కి
లక్షల రూపాయలు
హుండీలో వేస్తారు
అనాథ వృద్ధాశ్రమాలకు
రూపాయి విరాళం కూడా
విదల్చరు...
ఏమిటో ఈ మనుషులు !


\- కయ్యూరు బాలసుబ్రమణ్యం

## ఒక గుండె వేల గొంతులు

రాజకీయాల్ని
రాబందులకు అప్పజెప్పాక
విలువలన్నీ వెర్రి తలలుగా మారి
చిత్ర విచిత్రాలు చరిత్రపై నిలుస్తున్నాయి
అధికారం ఇంటి చుట్టమై
ఆంబోతు రంకెలు వినిపిస్తున్నాయి

ప్రశ్నించడం ఇప్పుడొక దేశ ద్రోహం
నిలదీయడం రాజద్రోహం
అధికారం కోసం అదును చూసి
మాటువేసి కొట్టడం నేటి ట్రెండ్ సెట్
రాజకీయం
చీకటి నిండిన రాజ్యంలో
గబ్బిలాలదే పెత్తనం అవుతుంది
అవినీతి నిండిన దేశంలో
ప్రశ్నించి, నినదించి నిలదీసే పులులూ
ఉంటాయి

మీరు బెదిరిస్తే బెదిరే మీ బినామీలం కాదు
అల్లూరి వారసులం



అవినీతిపై ఎదురొడ్డి నిలిచే
భరతమాత పుత్రులం

మీ రాజకీయ దారికి అడ్డంటూ
అనర్హత వేటు కత్తిలా వేలాడితే
ఒక్క రాహుల్ గుండె వేల వేల గొంతులై
మీ భరతం పట్టి మీ రాజకీయ భవితను
భూస్థాపితం చేస్తాయి...!

\- మహబూబ్ బాషా చిల్లెం

## పోస్ట్ మెడికేషన్ కాంప్లికేషన్స్ పై మానిటరింగ్ సిస్టం ఏర్పాటుకై కృషి: డాక్టర్స్ ఫార్మసి ఎం డి సునీత




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): అమెరికా లో ఉంటూ గత రెండు దశబ్దాలుగా ఇండియా లో ఉన్న వారికి తాను అందిస్తున్న సేవలను గుర్తించి ఎకనామిక్ టైమ్స్ వారు ముంబై లో ఇండియా ఫార్మా వరల్డ్ అవార్డ్స్ లో భాగంగా ఎమర్జింగ్ ఫార్మా లీడర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు డాక్టర్స్ ఫార్మసి ఎం డి సునీత.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కోవిడ్ సమయం లో రెండు తెలుగు రాష్ట్రాలలో చేసిన సేవకు, చికిత్స అనంతరం దుష్పరిణామలను గుర్తించే ఫార్మా కో జెనోవెక్స్ పరీక్ష రూపొందించినందుకు ఈ పురస్కారం లభించిందని,దేశంలో పేరొందిన ఫార్మా కంపెనీలు పాల్గొన్నా తనకు అవార్డు దక్కిందన్నారు. గతంలో తాను ఆత్మనిర్భర్ అవార్డ్ పొందానని,మెడికేషన్ తరువాత వచ్చే కంప్లికేషన్స్ ను తాము మానిటర్ చేసి ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేశామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయం తో పెషేంట్ ను కౌన్సిలింగ్ చేసే ప్లాట్ ఫార్మ్ తీసుకొస్తున్నట్లు ఆమె తెలిపారు.ప్రస్తుతానికి తన సేవలు హైదరాబాద్ కే పరిమితమైనా, రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాలలో సేవలు చేయనున్నట్లు, హెల్తీ కమ్యూనిటీలను అభివృద్ధి చేయడం డాక్టర్స్ ఫార్మసీ ముఖ్య ఉద్దేశ్యమని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆమెతో పాటు డాక్టర్స్ ఫార్మసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణులను ఆదుకోవాలి: తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా తీవ్ర వెనుకబడిన అనుభవిస్తున్న విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హనుమాండ్ల చారి మాట్లాడారు. విశ్వబ్రాహ్మణ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 2వేల కోట్లు కేటాయించాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి విశ్వకర్మకు 5000 పెన్షన్ అందించాలని తెలిపారు. స్వర్ణకారులు, వడ్రంగి కులాల వారిపై పోలీస్, అటవీశాఖ అధికారుల దాడులను అరికట్టాలని కోరారు. కుల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న విశ్వకర్మలకు వడ్డీ లేని రుణాలను, ఉచిత విద్యుత్ ను అందించాలని కోరారు. ఎల్బీనగర్ చౌరస్తాకు శ్రీకాంత్ చారి పేరు పెడదామని ప్రకటించడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ చారి, ఉదారపు నర్సింహా చారి, పడాల బ్రహ్మచారి, తోగటి విద్యాసాగర్, మహిళా ప్రధాన కార్యదర్శి భారతి తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో మహా అన్నదానం



మధిర రూరల్ ఏప్రిల్ ఒకటి ప్రజాపాలన ప్రతినిధి మున్సి పాలిటీ పరిధిలో పరిధిలో జలుగు మాడు గ్రామంలో 8వ వార్డులో శ్రీ హనమాన్ కోదండ రామాలయంలో ఐదు రోజుల బ్రహ్మోత్సవాలు కార్యక్రమంలో ఈరోజు ఉదయం 11 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం ముఖ్యఅతిథిగా వచ్చిన పలువురు ప్రముఖులు వారిచే ప్రారంభించిన మహానదాన కార్యక్రమం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో కోదండ రామాలయంలో మహానదాన కార్యక్రమం చేయటం శుభదినంగా ఆ సీతారామ రామచంద్ర ప్రభు ఆశీస్సులు అందరికీ ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమానికి పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు ఇట్లు జిలుగుమాడు ఆల%బ%య కమిటీ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ బిఆర్ఎస్ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరావు, మొండితోక జయరాజు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కోటేశ్వరరావు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరావు టౌన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు కౌన్సిలర్ మాధవి రాఘవరావు సిపిఐ నాయకులు బెజవాడ రవి కృష్ణ ప్రసాద్ శంకరాచారి భాస్కర్ రెడ్డి కృష్ణారెడ్డి గ్రామ ప్రజలు భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న విద్య కమిటీ చైర్మన్ నిత్యవసర సరుకులు పంపిణీ



బోనకల్, ఏప్రిల్ 01 ప్రజా పాలన ప్రతినిధి:మండలంలో గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాల విద్య కమిటీ చైర్మన్ ఎస్.కె మౌలాలి అలియాస్( వెంకయ్యకు) అతను వెన్నుపూస దెబ్బ తినడం వల్ల రెండు కాళ్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్న సమయంలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి కోటయ్య, ఉపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు, బివి ఇబ్రహీం, మోహన్ రావు, పుల్లారావు, తో కలిసి అనారోగ్యంతో బాధపడుతున్న మౌలాలిని పరామర్శించారు. అనంతరం ఎస్ఎంసి చైర్మన్ కు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి కోటయ్య మాట్లాడుతూ తమ పాఠశాల అభివృద్ధి కార్యక్రమంలో చాలా ఉత్సాహవంతంగా చురుగ్గా పాల్గొనేవారిని మౌలాలి త్వరగా కోలుకోవాలని సహజీవన విధానంలోకి రావాలని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ కారంగుల లక్ష్మణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మర్రి శివ నరసింహారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు మాసాల్లో రోడ్ల పనులు పూర్తి చేయాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



వికారాబాద్ బ్యూరో 01 ఏప్రిల్ ప్రజాపాలన : రెండు మాసాల్లో పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి రోడ్ల పనులు పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లో పంచాయత్ రాజ్, ఆర్ అండ్ బి రోడ్ల పనుల పై అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి కాంట్రాక్టర్లు, ఎంపీడీవోలు, డిఇ, ఏఇ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటికే మంజూరైన రోడ్ల పనులను వచ్చేవారం నుండి తప్పనిసరిగా మొదలుపెట్టాలని అన్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయం, అంకితభావంతో పనిచేసి నిర్ణీత సమయంలో పనులు పూర్తయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. మంజూరైన అన్ని పనులను కూడా వర్షాకాలంలోపే పూర్తి చేసినట్లయితే ప్రజల యొక్క ఇబ్బందులు తొలగించిన వారమవుతాని కలెక్టర్ అన్నారు. పనులు చేపట్టేందుకు ఏప్రిల్, మే రెండు నెలలు అనుకూలమైన వాతావరణమని, వర్షాలు పడినట్లయితే పనులు నిలిచిపోయే అవకాశం ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకొని రోడ్ల పనులు, మరమ్మత్తులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. పనులు చేపట్టే క్రమంలో జిల్లా యంత్రాంగం నుండి కావలసిన సహాయ సహకారాలు ఉంటాయని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఏప్రిల్, మే మాసాల్లో ఏవైనా సివిల్ పనులు ఉంటే కూడా పూర్తిచేయాలని కలెక్టర్ కాంట్రాక్టర్లకు సూచించారు. కాంట్రాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, పనులు చేపట్టేందుకు కావలసిన ఇసుక, మట్టిని సేకరించుకునేందుకు వీలుగా సంబంధిత శాఖల అధికారులకు సూచించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సిడిపి, ఎస్డిఎఫ్, ఎంపీ లాడ్స్, సిబిఎఫ్ నిధులతో చేపట్టిన పనులను ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. మండలాల వారీగా పెండింగ్ పనులు జాబితాలను తీసుకొని పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవోలు సంబంధిత శాఖల ఏఈ లతో కలిసి ప్రత్యేకమైన సమావేశాలు ఏర్పాటు చేసుకొని చేపట్టే పనులపై సమీక్షలు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ప్రజా ప్రతినిధులను, కాంట్రాక్టర్లను సమన్వయం చేసుకొని మే 31 నాటికి 80 శాతం పనులు పూర్తయ్యేలా కృషి చేయాలి అన్నారు. ఇంకా మిగిలిపోయిన పనులు ఏమైనా ఉంటే జూన్ 30 లోపు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పనులకు మొదటి ప్రాధాన్యత నిస్తూ నిర్దేశించిన సమయంలోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద అదేవిధంగా మన ఊరి మనబడి కింద చేపడుతున్న పనుల విషయంలో ఎంపీడీవోలు ప్రత్యేకమైన బాధ్యత తీసుకొని పనిచేస్తే వేగవంతంగా పనులు పూర్తి అయ్యేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు. మన ఊరు మన బడి కింద నిర్మాణాలు చేపట్టిన 42 పాఠశాలలకు సంబంధించిన పెయింటింగ్ అంచనాలను రూపొందించి మంగళవారం సాయంత్రం లోపు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జిల్లా, మండల స్థాయిలో వాట్సాప్ గ్రూప్స్ :

జిల్లా, మండల స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేసేందుకు వీలుగా వాట్సాప్ గ్రూప్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఇఇ లతోపాటు ఎంపీడీవోలను ఆదేశించారు. జిల్లా గ్రూపులో కలెక్టర్, అదనపు కలెక్టర్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్లను చేర్చాలని అదేవిధంగా మండల స్థాయిలో ఎంపీడీవోలు, కాంట్రాక్టర్లు, తహసిల్దార్ లు, ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన సమయంలోపు పనులు పూర్తయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. సమీక్ష సమావేశంలో పంచాయతి రాజ్ ఇఇ శ్రీనివాస్ రెడ్డి , ఆర్ అండ్ బి ఇఇ లాల్ సింగ్ , జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి నిరంజన్ రావు లు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీన పరుస్తున్న బిజెపి

## రాహూల్ గాంధీ పై అనర్హత వేటు పై మండి పడ్డ మండల కాంగ్రెస్ నాయకులు



బోనకల్ ఏప్రిల్ 01 ప్రజాపాలన ప్రతినిధి:ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ ఎంపీ,యువనేత రాహుల్ గాంధీ పై లోక్‌సభ సెక్రటేరియేట్ మార్చి 23వ తేదీ వేసిన అనర్హత వేటు,లోక్‌సభ సెక్రటేరియేట్ రాహూల్ గాంధీ నీ లోక్‌సభ నుంచి డిస్‌క్వాలిఫై చేయడం, ఆయన నివాసం ఉంటున్న నివాసాన్ని ఖాళీ చేయాలంటూ నోటీసుల జారీ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు.దేశంలో దొంగల పేర్ల మొత్తం మోడీనే ఉందని రాహూల్ గాంధీ గతంలో చేసిన వ్యాఖ్యలు తెలిసిందే.దేశ సంపదను కొల్లగొట్టిన వారిలో అధికంగా ఉన్నవారు మోడీలే ఉన్నారని వారు ఇప్పటికీ విదేశాల్లో ఉన్నారంటూ రాహూల్ గాంధీ ప్రస్తావించారు.స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతు ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చింది గాంధీ కుటుంబం అని,దేశం కోసం వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వారికి ఎదురోడ్డి నిలిచి పోరాడిన కుటుంబం గాంధీ కుటుంబం అని అన్నారు.అలాంటి కుటుంబం నుంచి పుట్టిన రాహుల్ గాంధీ చిన్నతనం నుంచి వారి అడుగుజాడల్లో నడుస్తూ దేశంలో పలు ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ ఇటీవల దేశవ్యాప్తంగా సుమారు 4000 కిలోమీటర్లు పైగా భారత్ జోడోయాత్రతో ప్రతి ఒక్క పేదవాడి కష్టాన్ని తెలుసుకొని వారికి అండగా నిలుస్తూ వచ్చారని తెలియజేశారు.అలాంటి వ్యక్తి ప్రధాని మోదీని ఇంటిపేరుతో దూషించారంటు సూరత్ కోర్టు,రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష విధించడం హేయమైన చర్యగా అభివర్ణించారు.రాహుల్ పై నేరపూరిత పరువునష్టం కేసు వేసిన ప్రధాని మోడి బీజేపీలో ఉన్న 277 మంది ఎంపీలు పలు కేసుల్లో ఉన్న వారిని ఎందుకు పార్లమెంట్లో కొనసాగిస్తున్నారో దేశ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రజాప్రాతినిధ్యం చట్టం సెక్షన్ 8 ప్రకారం వారందరినీ దోషులుగా పార్లమెంట్ నుంచి డిస్ క్వాలిఫై చేయాలనీ డిమాండ్ చేశారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో స్త్రీలపై అఘాయిత్యాలు,దాడులు జరుగుతున్న మోడీ కనీసం ఉలుకు పలుకు లేకుండా ఉత్సవ విగ్రహంలా మారిపోయారని దుయ్యబట్టారు. రాహూల్ గాంధీ పై ప్రధాని మోడీ పాల్పడిన దుశ్చర్యను మండలంలోని నాయకులు ప్రతి గడపగడప తీసుకువెళ్లి బిజెపి దిగజారుడు రాజకీయాలకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.లోక్‌సభ సెక్రటేరియేట్ ఇచ్చిన నోటిఫికేషన్‌పై మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, జెడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు తో పాటు పలువురు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దుర్గారావు, జెడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబులు మాట్లాడుతు ఇదో తప్పుడు నిర్ణయమని అన్నారు.ఒక ఎంపీని అనర్హుడిగా ప్రకటించే అధికారం లోక్‌సభ సెక్రటేరియేట్‌కు లేదన్నారు.రాష్ట్రపతి దీనిపై నిర్ణయం తీసుకోవాలని, అది కూడా ఎన్నికల సంఘంతో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఇది ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుందని ఆరోపించారు. కోర్టు తీర్పు ఇచ్చిన 24 గంటల లోపే ఈ నిర్ణయాన్ని ప్రకటించడం దారుణమన్నారు. రాహూల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కోలేక పిరికిపందల చర్యగా అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు,వైస్ ఎంపీపీ గూగులోత్ రమేష్,కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, చొప్పకట్లపాలెం సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భానోత్ శ్రీనివాసరావు,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేబ్రోలు మల్లికార్జున్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్యా భద్రు నాయక్,సేవాదళ్ మండల అధ్యక్షుడు చింతేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్లర రాజకీయాలు చేస్తూ చిల్లరగా మారకండి




వికారాబాద్ బ్యూరో 01 ఏప్రిల్ ప్రజాపాలన : బిఆర్ఎస్ పార్టీ అంతర్గత విషయాలను ఎవరు కూడా రచ్చ చేయరాదని ఎమ్మెల్యే ఆనంద్ వర్గీయులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. అసమ్మతిని ఎగదోషి పబ్బం గడుపుకోవాలని చూడడం అవివేకం అని తూర్పారబట్టారు. శనివారం మున్సిపల్ పరిధిలోని ఎన్నేపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ద్వారా ఏమైనా సమస్యలు వస్తే వెంటనే కూర్చుని పరిష్కరించుకోవాలి లేదా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇతర పార్టీల నాయకుల కంటే వైరీవర్గమే ఎమ్మెల్యే ఆనంద్ కు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆనందును ఎంత అవమానపరిస్తే మేము అంత లాభపడతామనే అడియాశలో కొట్టు మిట్టాడుతున్నారని స్పష్టం చేశారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సన్నగారి కొండల్ రెడ్డి ఇంట్లో నాలుగు రాజకీయ పదవులు ఉన్నా ఇంకా ఆశ చావలేదని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే సంజీవరావును ఆడించినట్లుగా ప్రస్తుత ఎమ్మెల్యే ఆనందును ఆడిస్తామనుకోవడం అవివేకమని ఘాటుగా స్పందించారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఆనంద్ ఏ ఒక్కరికి కూడా అన్యాయం జరగనివ్వకుండా సమన్యాయం చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నారని గుర్తు చేశారు. అసమ్మతిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తూ, ఇతర పార్టీ నాయకులకంటే మీరే మా ఎమ్మెల్యేను మైనస్ చేయాలని చూస్తున్నారని, ఇలాంటివి మల్లీ పునరావృత్తం ఐతే ఎన్టీఆర్ చౌరస్తాలో బట్టలిప్పి కొడతామని ఎమ్మెల్యే వర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఒక్క కేసైనా నమోదయ్యిందా అని ప్రశ్నించారు. కేసులకు పూర్తి వ్యతిరేకం, అలాంటి నాయకుడి పై బీఆర్ఎస్ అసమ్మతి నాయకులు అప్రజాస్వామికంగా అబద్ధాలు మాట్లాడుతూ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. ప్రస్తుత అసమ్మతి వర్గీయులలో పార్టీలు ఎక్కువగా ఫిరాయించిన వారే ఆక్రోశం గక్కుతున్నారు. మేము ఉద్యమాలలో పాల్గొని రాష్ట్ర సాధనలో భాగస్వాములయ్యామని దెబ్బలు చేర్చుకునే అసమతి నేతలకు గురువింద నలుపు చందంగా వ్యవహరిస్తున్నారని దెప్పి పొడిచారు. మేము ఆడిందే ఆట పాడిందే పాట కూర్చోమంటే కూర్చోవాలి నుంచోమంటే నుంచోవాలి వంగమంటే వంగాలే అనే విధంగా అసమతి వర్గీయులు వ్యవహరిస్తామంటే బట్టలూడదీసి కొడతామన్నారు. తిన్న ఇంటి వాసాలనే లెక్కపెట్టే విధంగా వ్యవహరించడం అసమ్మతి వర్గీయులకే చెల్లిందని విమర్శించారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు మండల పార్టీ అధ్యక్షులు పిఎసిఎస్ సంఘాల అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత్రికేయుల ఆధ్వర్యంలో విరాళాల సేకరణ...



బీరుపూర్, ఏప్రిల్ 01 (ప్రజపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గొడిసెల రమేష్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలోని చనిపోయిన పాత్రికేయుల సోదరుల కుటుంబాలకు అండగా ఉండాలనే భావనతో వారికి కొంత ఆర్థికంగా సహాయం చేయాలని మండలంలో 3500 రూపాయలు విరాళాలు సేకరించారు. విరాళాలు అందజేసిన వారిలో అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సాతర్ల మహేష్ శనిగారపు రవీందర్ మామిడిపల్లి లక్ష్మణ్ శనిగారపు రమేష్ పూదరి ప్రవీణ్ పూర్ణచందర్ తదితరులు హాజరయ్యారు.

## నృత్యం చేస్తూ బిఆర్ఎస్ నాయకుడు బండారు నరేందర్ మృతి



జగిత్యాల, ఏప్రిల్ 01 (ప్రజపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ చౌరస్తాలో ఎమ్మెల్సీ కవితను ఎదుర్కొనెందుకు ఏర్పాట్లు చేయడంతో అపశ్రుతి నెలకొంది. టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మున్సిపల్ కౌన్సిలర్ బండారు రజిని భర్త బండారు నరేందర్ నృత్యం చేస్తు కింద పడిపోయాడు. గమనించిన టిఆర్ఎస్ నాయకులు ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడు. జగిత్యాల పట్టణంలో బి.అర్.యస్ వర్గాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్సీ కవిత ఎల్. రమణ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత ఎమ్మెల్యేలు డా: సంజయ్ కుమార్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భోగ శ్రావణి కౌన్సిలర్స్ నాయకులు తదితరులు ఆయన భౌతికాయనికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# రాహుల్ గాంధీ కుటుంబంపై కక్షపూరిత వ్యవహారం చేస్తున్న నరేంద్ర మోడీ

**మధిర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్**



మధిర, ఏప్రిల్ 01 ప్రజా పాలన ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయటం హేయమైన చర్య అని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సురంశెట్టి కిషోర్, మండల కాంగ్రెస్ ఇంచార్జ్ పెంద్ర అంజయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయటాన్ని నిరసిస్తూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే టిపిసిసి అధ్యక్షుడు యనముల రేవంత్ రెడ్డి, శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క పిలుపు మేరకు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెలరోజులపాటు ఇంటింటి ప్రచారం చేపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయాల్లో కక్షపూరిత వాతావరణాన్ని సృష్టిస్తుందని విమర్శించారు. హైకోర్టుకి పోయే అవకాశం ఉన్న కూడా రాత్రికి రాత్రి అనర్హత వేటు వేయటం దుర్మార్గం అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన చరిత్ర ఉన్న గాంధీ కుటుంబంపై కక్షపూరితంగా ప్రధానమంత్రి మోడీ వ్యవహరించడం దిగుజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. గాంధీ కుటుంబం కాంగ్రెస్ పార్టీ కోసం దేశం కోసం అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. కక్ష పూర్వకంగా వ్యవహరిస్తున్న బీజేపీ పార్టీకి వచ్చే ఎన్నికల్లో దేశ ప్రజలే ఓటుతో తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దారా బాలరాజు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాణావత్ వెంకట రమణ నాయక్ ,సోషల్ మీడియా మధిర నియోజకవర్గం ఇంఛార్జి షేక్ జహంగీర్,మధిర నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి ,మండల యూత్ అధ్యక్షుడు అదంకి రవికుమార్ ,మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, నిడమానూరి వంశీ దుంపా వెంకటేశ్వర రెడ్డి, బిట్ర ఉద్దండయ్య, పాల్గొన్నారు.

# బిజెపి నేతృత్వంలో ప్రజాస్వామ్యం ఖూనీ



ఎర్రుపాలెం, ఏప్రిల్ ఒకటి ప్రజా పాలన ప్రతినిధి:బీజేపీ నేతృత్వంలో ఖూని చేయబడుతున్న ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి సూచించారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశనుసారం టిపిసిసి, సీఎల్పీ పిలుపు మేరకు శనివారం మండల కాంగ్రెస్ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అఖిల భారత కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ పై బీజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.గుజరాత్ సూరత్ కోర్టులో 2021లోనే రాహుల్ గాంధీ పై విచారణ ముగిసిందని ఉద్దేశపూర్వకంగా మళ్ళీ 2022 లో పిటిషనర్ పుర్నేష్ మోడీ రాహుల్ గాంధీ ని మళ్ళీ కోర్టు కి పిలిపించాలని అప్పుడున్న జడ్జీ ను కోరడంతో ఇన్ని సార్లు ఒక వ్యక్తిని విచారణ పేరిట పిలవడం వేదింపులు కిందకు వస్తుందని అది నేరమని సదరు జడ్జీ పిటిషనర్ కి చెప్పడం జరిగిందని అన్నారు. అయితే పూర్నేష్ మోడీ హైకోర్టు కి వెళ్లి స్టే తెచ్చుకొని కొన్నాళ్లపాటు ఆగి ఎప్పుడైతే రాహుల్ గాంధీ పార్లమెంట్లో మోడీ అక్రమాలపై,అదాని ఆస్తులపై ప్రశ్నించడం మొదలు పెట్టారో మళ్ళీ కేస్ ను ప్రారంబించి వెను వెంటనే విచారణ రెండు ఏండ్లు జైలు శిక్ష విధిస్తూ తీర్పు రావడం జరిగింది తెలిపారు. ఇదంతా చూస్తుంటే దేశంలో ప్రధాన ప్రతి పక్ష పార్టీ అయిన కాంగ్రెస్ ను దెబ్బతీయాలని ఆ తర్వాత చిన్న పార్టీలను వినాశనం చేసి దేశంలో రాజ్యాంగాన్ని అంతం చేసి మోడీ అదానీల రాజ్యాంగం తీసుకురావాలని మోడీ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు అని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, విద్వేషాలు తొలగిపోయి ప్రేమానురాగాలు పెరిగి దేశమంతా ఒకతాటిపై ఉండి దేశాబివృద్ధి జరగాలనే ఆకాంక్షతో ఏఐసిసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించడం జరిగిందని అన్నారు. హిడెన్బర్గ్ అనే సంస్థ ఆదాని యొక్క ఆస్తులు ఏవిధంగా డొల్ల కంపెనీలతో కృత్రిమంగా సృష్టించ బడ్డది దానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏవిధంగా సహకరించింది. ఇలాంటి అనేక అంశాల మీది నివేదిక తయారు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల సొమ్ము దోపిడీ గురించి రాహుల్ గాంధీ వేసిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక భయందోలనకు గురై నియంత తరహాలో అణిచివేసే ప్రయత్నం మొదలు పెట్టారని అన్నారు. ఈ రోజు మోడీ నాశనం చేస్తున్న దేశ ప్రజాస్వామ్యాన్ని నిర్మించడానికి రాహుల్ గాంధీ కుటుంబం తమ రక్తాన్ని చిందించిందని ఈ కుటుంబం భారత దేశ ప్రజల గొంతులను పెంచింది మరియు తర తరాలుగా సత్యం కోసం పోరాడిందని తెలిపారు. ప్రధానమంత్రి, కేబినేట్ మంత్రులు, మొత్తం వ్యవస్థ కలిసి ఒక వ్యక్తిని కాపాడటానికి ఇంతగా ఎందుకు ప్రయత్నిస్తున్నరనేది ప్రజలు ఆలోచించాలని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి పార్టీలకతీతంగా ప్రజాస్వామ్య వాదులు జర్నలిస్టులు అందరూ ఒకే తాటిపై ఉండి దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.

## భూముల గెజిట్‌ను వెనక్కి తీసుకోకపోతే పోరాటం చేస్తాం



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 1 ప్రజాపాలన ప్రతినిదినజ్దిక్ సింగారం రెవెన్యూ పరిధిలో 4తరాలుగా 4 గ్రామాల రక్షిత కౌలు దారులు సాగు చేస్తున్న1400 ఎకరాల భూములు ( ఓంకారేశ్వర దేవాలయ భూములని )ఫార్మాసిటీకి తీసుకోవాలనే గెజిట్ ను బీ ఆర్ ఎస్ ప్రభుత్వం వెంటనే విరమించు కొక పోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వనికి ఎచ్చరిక చేస్తున్నాము. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి మధుసూదన్ రెడ్డి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య మాట్లాడుతూ నజ్దిక్ సింగారం రెవెన్యూ పరిధిలో 4 గ్రామాలు రైతులు 600 కుటుంబాలు. సర్వేనెంబర్ 163 నుండి 180 182 నుండి 108 182 211 212 మరియూ 219లలో 1400 ఎకరాల భూములు స్వాతంత్ర్యం రాకముందు నుండి భూములల్లో రాళ్లు రప్పలు తీసి అభివృద్ధి చేసి భావులు తవ్వి మోటలు కొట్టి బోర్లు వేసి కరంటు డీడీలు కట్టి కరంటు మంజూరు చేసి కరంటు బిల్లు చెల్లెస్తూ ఈ భూములనే నమ్ముకొని జివిస్తున్నారు. వీరికి రక్షిత కౌంటర్ చట్ట ప్రకారంగా 1950 లో టెనెంట్ సర్టిఫికెట్లు 37ఏ వచ్చింది. రక్షిత కౌలు దారుగా నమోదు చేసినారు. 38ఈ ఇవ్వాల్సివుండగా కుట్రపూరితంగా ఇవ్వకుండా 1953 లో దేవుని పేరు రాసి దేవుని భూమని కౌలు చెల్లించుకున్నారు . బీ ఆర్ ఎస్ పార్టీ 2వ సారి అధికారం లో కి రాగానే స్థానిక ఎమ్మెల్యే అతని కుమారుడు సింగారం నంది వనపర్తి గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తారు అనుకున్నాము కానీ 1400 ఎకరాల భూములకు ఎసరు పెడ్తరు అనుకోలేదు ముందుగా ఇందులో 380 ఎకరాల ప్రభుత్వ భూమి వుంది పార్మాసిటికి ఇస్తామని అప్పట్లో పేపర్ ప్రకటన రాగానే వెంటనే మా సంఘాల ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేయడం తో ఎనకకు తగ్గినట్లే చేసి ఇప్పుడు టీఎస్ ఐఐ సీ ఎండోమెంట్ పూజర్లు ఒక్కటై రైతులకు చెప్పకుండా మొత్తం 1400 ఎకరాల భూమిమిలో 1022.33గుంటలకు భూమి పార్మా కంపెనీకి ఇస్తామని హై కోర్టుకు పోయి పర్మిషన్ తెచ్చుకొని రైతులకు ఎసరు పెట్టిందని బీ ఆర్ ఎస్ ప్రభుత్వం. రైతుల పక్షపాతి అని రోజు గగ్గోలు పెడుతున్నారు పార్మా సిటీకి పోయే ముందు రైతులు సాగుచేస్తున్న భూములను చూశారా పంటలు చూశారా బోర్ భావులు కరంటు చూసారా భూముల అభివృద్ధి చూశారా రైతుల దగ్గర వున్నా టేనెంటూ సర్టిఫికెట్ లు చూసారా 1950 నుండి రికార్డులు చూశారా. ఏమి చూడకుండా అప్పనహంగా కజేసి ఇభూములనే నమ్ముకొని జీవిస్తున్న 600 కుటుంబలా పరిస్థితి ఏమి చేయాలను కుంటున్నారు ఖబర్దార్ ఈ భూముల జోలికి వస్తే రైతుల పక్షాన ఎంతటి పోరాటానికైనా సిద్దంగా వున్నాము వెంటనే పార్మా కంపెనీకి ఇయ్యాలనే గెజిట్ వెంటనే వెనక్కు తీసుకొని 37 ఏ టెనెంటూ సర్టిఫికెట్ ప్రకారంగా రక్షిత కౌలుదార్ చట్ట ప్రకారంగా రైతులకు సాగుచేస్తున్న రైరులకు అందరికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలి.

## ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పోషణ్ పక్వాడా కార్యక్రమం అమలు చేస్తోంది



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ తేదీ 1ప్రజాపాలన ప్రతినిధి: శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కన్వర్జెన్సి సమావేశానికి అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పోషణ్ పక్వాన్ కార్యక్రమం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 20 నుంచి ఏప్రిల్ 3 వరకు పోషణ పక్వాడా పేరుతో వారోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోషణ్ పక్షోత్సవాల్లో భాగంగా తల్లులు, గర్భిణులు, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. పోషణ పక్షోత్సవాలు జిల్లాలో విజయవంతం చేసేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో ఆహార నియమాలు అవలంభించే విధంగా అవగాహణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకోసం (మిల్లెట్స్) సామలు, కొర్రలు, అరికెలు, జొన్న, సజ్జ, రాగి తదితర పోషకాలు కలిగిన ఆహారంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చినందున, పక్షం రోజులపాటు ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. అంగన్వాడీ, వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో ఆరోగ్య రక్షణకు పాటించాల్సిన సూత్రాలపై అవగాహన కలిగించాలని తెలిపారు. పిల్లలలో ఎత్తు బరువు పెరుగుదలకు, రక్తహీనత లేకుండా బలవర్ధకమైన పౌస్టికాహారం అందించాలని, చిరుధాన్యాల్లోనే విటమిన్స్, పీచు పదార్థాలు కలిగి ఉన్న వాటిని తీసుకోవాలని అన్నారు. చిరుధాన్యాల వలన కలిగే లాభాలు వివరిస్తున్నాం. రక్తహీనత ఉన్న మహిళలు, బాలికలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని పిల్లలకు అందించాలని అన్నారు. పిల్లలలో ఎత్తు బరువు పెరుగుదలకు, రక్తహీనత, పౌష్ఠిక ఆహారం లోపం అంశాలపై తల్లితండ్రులలో అవగాహన కల్పించాలని అన్నారు. చిన్న పిల్లలు, మహిళల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి పరిష్కరించాలని, జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, పసి పిల్లలకు పోషక విలువలతో కూడిన పౌష్ఠిక ఆహారం అందించాలని తెలిపారు. మండలాల వారీగా పిల్లలలో ప్రస్తుతం ఉన్న బరువు, ఉండాల్సిన బరువు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఎత్తు, బరువు కొలిచి ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని అన్నారు. ప్రతి సూపర్ వైజర్ ఇంటియింటికి వెళ్లి బలహీనంగా ఉన్న పిల్లలను గుర్తుంచి బలవర్ధకమైన పౌష్ఠిక ఆహారం అందించేలా తల్లులకు అవగాహన కలిపించాలని, జిల్లాలో " ( అతితీవ్ర లోప పోషణ) (తీవ్ర లోప పోషణ)" లేకుండా చేయాలని సంబంధిత సీ.డీ.పీ.ఓలు, సూపర్ వైజర్లు కు ఆదేశించారు. చిరుధాన్యాల వినియోగం పై కొంగరకలాన్ అంగన్వాడీ కేంద్రానికి చెందిన చిన్నారులు ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా పోషణ పక్షం పోస్టరును అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్ విడుదల చేశారు. ఈ సమావేశంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి మోతి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ప్రభాకర్, మెప్మా పిడి అహ్మద్ సఫిఉల్లాహ్ సీడీపీఓలు, సూపర్ వైజర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుభాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏక్తా రాజా ఏకీ రాణి చిత్ర యూనిట్ సభ్యులు



మేడిపల్లి, ఏప్రిల్ 1 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డిని హబ్సిగూడలోని ఆయన నివాసంలో శనివారం ఏక్తా రాజా ఏకి రాణి చిత్ర యూనిట్ సభ్యులు ప్రొడ్యూసర్ హిందూపూర్ మనోజ్ రెడ్డి, కో డైరెక్టర్ రమేష్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ భాను పటేల్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏక్తా రాజా ఏకీరాణి చిత్ర యూనిట్ సభ్యులు ఎమ్మెల్యే సుభాష్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ చిన్న చెరువు సుందరీకరణ పనులు చేపట్టాలని మేయర్ కు వినతి



మేడిపల్లి, ఏప్రిల్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ చిన్న చెరువు సుందరీకరణ పనులను చేపట్టాలని మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్న నాగేశ్వరావు హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీని మర్యాదపూర్వకంగా కలుసుకొని వినతి పత్రం అందజేశారు. రామంతాపూర్ చిన్న చెరువు నుండి దుర్గంధం వెదజల్లుతుంటే చుట్టుపక్కల 18 కాలనీ వాసులు ఇబ్బందిపడుతున్నారని మేయర్ కు తెలిపారు. చిన్న చెరువుకు రెండువైపులా గేట్లు లేకపోవడం వల్ల ఈ మధ్యకాలంలో చెరువులో పడి ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు చోటుచేసుకున్నాయని అన్నారు. ఓపెన్ జిమ్ కి సంబంధించి ఈ మధ్యకాలంలో జిమ్ పరికరాలు తొలగించారని వాటి స్థానంలో వేరే పరికరాలను ఇప్పటిదాకా అమర్చలేదన్నారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు చెరువుల సుందరీకరణలో భాగముగా ప్రజలకు అందుబాటులో ఉండే విధముగా ,వాకింగ్ ట్రాక్ ,క్రీడాప్రాంగణం,చెరువులో కూరుకుపోయిన పూడిక తీయించటం ,రెండువైపుల గేట్లు మరియు బయటి వాహానాలను లోనికి అనుమతించకుండా సెక్యూరిటిని ఏర్పటు చేయాలని పై సమస్యల గురించి మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి మాజీ కార్పొరేటర్ వివరించారు.

## రాహుల్ గాంధీపై అనర్హత వేటు విరమించుకోవాలి



శంకరపట్నం ఏప్రిల్01 ప్రజాపాలన రిపోర్టర్:కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం సమావేశంలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్ హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ పార్లమెంట్లో చీకటి కోణాలపై నిలదీయడంతో, 2019 కర్ణాటక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో చేసిన కొన్ని వాక్యాలను సాకుగా చూపి, రాహుల్ గాంధీ పై పెట్టిన కేసు నో విరమించు కోవాలనుకున్నప్పటికీ, అదే కేసును తిరగతోడి పార్లమెంట్లో అనారాతవేటు వేయడం బిజెపి కుట్రలకు నిదర్శనమని,ఆయనపై అనర్హత వేటు వేశారని ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్థిక నేరస్తులను ఆర్థిక నేరస్తులకు అండగా ఉంటున్న మోడీ నీ ఆర్థిక దొంగలను ప్రశ్నించినందుకు, ఆర్థిక దొంగలను కుబేరులుగా చేసిన ఘనత మోడీ దేనని ఆ చీకటి కుంభకోణాలను బయట పెడతాడన్న భయంతో రాహుల్ గాంధీ పై అనాధ వేటు అనర్హత వేటు విరమించుకోకపోతే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు రాష్ట్రస్థాయి కేంద్రస్థాయిలో నిరసనలు వ్యక్తం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఏఐసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి ఉప్పుగల్ల మల్లారెడ్డి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఇసాముద్దీన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి జాంగిర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాంపల్లి తిరుపతి, టౌన్ యూత్ అధ్యక్షుడు పూరెల్ల ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందంతదితర నాయకులు పాల్గొన్నారు.


## డివిజన్లోని వెంకటాద్రి నగర్ లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ తేదీ 1 ప్రజాపాలన ప్రతినిధి:హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి నేడు డివిజన్ లోని వేంకటాద్రి నగర్ లో జరుగుతున్న నూతన భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీ పైప్ లైన్ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, కాలనీ వాసులకు రాబోవు రోజుల్లో ఎలాంటి డ్రైనేజ్ సమస్యలు ఏర్పడకుండా లెవెల్స్ సారి చూసుకుంటూ వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నాగరాజు గౌడ్ , కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కిషన్ చందు, విజయ్ , బురానుద్దీన్ , నాగరాజు , మేనేజర్ వాహిని , సిబ్బంది బాలు నాయక్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీలకు అంబేద్కర్ కాంట్రిబ్యూషన్

**2. బ్రాహ్మణిజానికి అనేక రూపాలు, అనేక సిద్ధాంతాలు**



**బిఎస్. రాములు**
**బీసీ కమిషన్ మాజీ చైర్మన్**

1916లో ఒక బ్రాహ్మణుడికి చెప్రాసి (అటెండర్/ఫ్యూను) ఉద్యోగం ఇవ్వకుండా శూద్రులకు ఇవ్వడంవల్ల మద్రాసు రాష్ట్రం నుంచి ప్రత్యేక ఆంధ్రా రాష్ట్రం కావాలని కోస్తాంధ్ర బ్రాహ్మణులు ఆంధ్రా ఉద్యమంలో ఉద్యమంతో ముందుకు వచ్చారు. 1921లో అఖిలభారత కాంగ్రెసు పార్టీ కాకినాడ మహాసభల్లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయడానికి తీర్మానించింది. ఇలా శూద్ర, అతిశూద్ర సమస్య ఉద్యోగాల కల్పన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంగా కోస్తా ఆంధ్రా బ్రాహ్మణులు శూద్రులకు, అతిశూద్రులకు పెద్దపీట వేస్తున్న జస్టిస్ పార్టీకి వ్యతిరేకంగా, పెరియార్ రామస్వామి నాయకర్ ద్రవిడ నాన్ బ్రాహ్మిణ్ ఉద్యమానికి వ్యతిరేకంగా సిద్దాంతాన్ని ముందుకు తీసుకొని వచ్చారు.

**3. కమ్యూనిజంలో బ్రాహ్మణిజం – జాతుల సమస్య సిద్ధాంతం**

ఎం.ఎన్. రాయ్ జాతుల సమస్యపై లెనిన్‌కు చేసిన సూచనలు బ్రాహ్మణిజంలో, అగ్రకులతత్వంలో భాగమే. ఇలా బ్రాహ్మణిజం కమ్యూనిజాన్ని కూడా వదిలిపెట్టలేదు. మార్క్సిజంలోని జాతుల సమస్యలో బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలవాదాలను, ప్రాంతాలను ప్రయోజనాలను జాతీయవాదంగా గుర్తించ నిరాకరించారు. అది కులతత్వవాదం అన్నారు. అగ్రవర్ణ, అగ్రకుల పెట్టుబడిదారులను, అగ్రకుల మధ్య తరగతిని, స్థానిక బూర్జువాలు అని, జాతీయవాదులు అని, అది జాతీయవాదం అని సిద్ధాంతీకరించారు. అవే ప్రయోజనాలకోసం ముందుకు కదులుతున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, శూద్ర, అతిశూద్ర కుల ఉద్యమాలను జాతీయ ఉద్యమాలు అని అంగీకరించడానికి వారి మనస్సు ఒప్పలేదు. వారిది కుల వాదం అన్నారు. ఇలా జాతుల సమస్య, జాతుల స్వయం నిర్ణయాధికారం, స్థానిక బూర్జువాల అభివృద్ధికి చేయూత పేరిట, మద్దతు పేరిట, అగ్రవర్ణ, అగ్రకులాల ప్రయోజనాలనే నిరంతరం కాపాడుతూ, పెంచి పోషిస్తూ వస్తున్నారు. ఇది బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కూడా కావాలని కోరినప్పుడు వారిని కులతత్వం అని పేర్కొంటున్నారు.

నేటికీ ఈ సిద్ధాంతాన్ని వారు వదులుకోలేకపోతున్నారు. అందువల్లే వారు బీసీ, ఎస్సీ, ఎస్టీల వాదాలను, రాజ్యాధికార సిద్ధాంతాలను, బహుజన జాతీయవాదాన్ని బహుళ ప్రజానీక రాజ్యాధికార సిద్ధాంతాలుగా ఆమోదించడం లేదు. ఆయా సామాజిక వర్గాలకు రాజకీయ ప్రాతినిథ్యం ఉండాలని చేస్తున్న ఉద్యమాలను మార్క్సిస్టులు, వామపక్షాలు వ్యతిరేకించడం బ్రాహ్మణిజంలో భాగమే. తామే అధికారంలోకి రావాలి అని ఆయా వామపక్ష పార్టీలు అనుకుంటున్నాయి తప్ప ఆయా సామాజిక వర్గాలు రాజకీయ ప్రాతినిథ్యం పొందడానికి రాజ్యాంగంలో చేర్చాల్సి ఉంటుందని మాత్రం అంగీకరించడానికి సిద్ధంగా లేరు. ఇలా వారి తాత్విక భూమికతో 70 శాతం జనాభా గల బీసీ, ఎస్సీ, ఎస్టీ, సామాజిక వర్గాల రాజకీయ ప్రాతినిధ్య సిద్ధాంతమే లోపించింది. నేటికీ అలాగే కొనసాగుతున్నది. మార్క్సిజంకు సంబంధించిన అన్ని పార్టీలకు ఈ మాట వర్తిస్తుంది. అందుకే డా॥ బి.ఆర్. అంబేడ్కర్ వీరిని బ్రాహ్మణ్ బాయ్స్ అని సంబోదించాడు. కొందరు ఉద్యమిస్తున్న ప్రజలు ప్రజాస్వామ్యయుతంగా అధికారంలోకి రాకుండా, ఎన్నికలను బహిష్కరించాలని, ఎన్నికలకు దూరంగా ఉండాలని, ప్రజలు అధికారంలో భాగస్వామ్యం కాకుండా, విచిత్రమైన సిద్ధాంతాలు ముందుకు తెచ్చారు.

వామపక్షాలు అనేక కార్మిక ఉద్యమాలను నిర్మించాయి. రైతుకూలి ఉద్యమాలను నిర్మించాయి. దున్నేవారికి భూమి అని నినాదాలు ఇచ్చాయి. ఉద్యోగులకు, పట్టణ కార్మికులకు ఎన్నో పోరాటాలు చేసి మద్దతుగా నిలిచారు. అయితే భూస్వామ్య రాజరిక బ్రాహ్మణీయ సంస్కృతికి వ్యతిరేకంగా వారి ఉద్యమాలను ఎక్కుపెట్టలేదు. పెట్టుబడిదారీ సంస్కృతికి వ్యతిరేకంగా కార్మికవర్గ సంస్కృతి నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చి పూనుకోలేదు. ఆధిపత్యవాదాలు, అణచివేతలు, సంస్కృతి, నిర్మాణ రూపాల్లో కొనసాగుతాయి. వామపక్షాలు, కుల వ్యవస్థ, వర్ణ వ్యవస్థ, భూస్వామ్య వ్యవస్థ వంటి నిర్మాణ రూపాల్లో కొనసాగుతున్న వాటిని, భావజాలాన్ని, సంస్కృతిని పట్టించుకోలేదు. వాటి స్థానంలో నూతన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, కులాతీత సంస్కృతి నిర్మాణం కోసం కృషి చేయలేదు. ఆర్థిక పోరాటాలకు, ఆకలి పోరాటాలకు పరిమితమయ్యారు. సాంస్కృతిక ఉద్యమాల పేరుతో హిందూ జాతీయత, భారతీయత, హిందూ సంస్కృతి పేరిట, బ్రాహ్మణీయ, అగ్రకుల రాజరిక, భూస్వామ్య కాలాలనాటి సంస్కృతిని, జీవన విధానాన్ని ఆస్తిక భావాలను గుడి గోపురాల సంస్కృతిని ముందుకు తెస్తూ ఆర్ఎస్ఎస్, బిజెపి, రామజన్మ భూమి, బాబ్రీ మసీదు వివాదం, రథయాత్రలతో అధికారంలోకి వచ్చింది. సంస్కృతిని, కుల వ్యవస్థను, కుల అంతరాలను, శూద్ర, అతిశూద్ర సామాజికవర్గ సాధికారికతను, మహిళా సాధికారికతను పట్టించుకోక పోవడంవల్ల వామపక్షాలు క్రమంగా ప్రజలకు దూరమవుతూ వచ్చారు. ఆయా సామాజిక వర్గాల ప్రత్యేక ఉనికిని, వారి ఆశలను, ఆకాంక్షలను కులతత్వం అంటూ గుర్తించ నిరాకరించారు. ప్రజలను విడదీస్తేనే తమ ఆధిపత్యం నిరంతరం కొనసాగుతుందని, వర్ణాధిక్యవాదులు హిందూ మతం పేరిట వేల యేళ్ళుగా కులాలమధ్య అంతరాలు సృష్టించి ఒకరికన్నా ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ అంటూ విభజించి పాలిస్తున్నారు. వామపక్షాలు దీన్ని పరిష్కరించడానికి సైద్ధాంతిక భూమికలను ఏర్పాటు చేసుకోలేకపోయాయి. ఉద్యమించలేకపోయాయి.

**(తరువాయిభాగం రేపటి సంచికలో..)**

## తెలంగాణలో దళిత బందు దళితుల కోసమా? లేక బి ఆర్ యస్, కాంగ్రెస్ పార్టీకి కమిషన్ల కోసమా?

**బీజేపీ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు**



మధిర ,ఏప్రిల్ 01ప్రజా పాలన ప్రతినిధి:రాష్టంలో దళిత బందు అమలావుతున్న తీరు చూస్తుంటే, కమిషన్ల కోసమే అనట్టుగా మారిందనీ బిజెపి మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గం లో పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసిన, చింతకాని మండలం, మధిర మండలం లో రొంపిమాళ్ళ గ్రామంలో అమలు జరుగుతున్నా తీరు ఇక్కడ అధికార పార్టీ, నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులకు, అధికారులకు చేతులు తడవనిదే, యూనిట్లు ఇచ్చే పరిస్థితి లేదనీ ఆయన ధ్వజమెత్తారు.ఉదాహరణ కు, ఒక,టాక్టర్ రైతు వారీగా కొంటె, సుమారుగా 6,00000, అయితే, దళిత బందులో 6,70000?అవుతుంది,ట్రక్కుట్రైర్స్ కలిపి రైతు వారీగా 1,90000?అవుతుంటే దళిత బందులో 2,30000అవుతుంది,టెంట్ సామాన్లు కొనుగోళ్లో కుడా అధికారులు చూసించిన షాప్ దగ్గరకే వెళ్లి కొనుగోలు చేయాలి, ఇందులో అధికార్ల పాత్ర ఎంత,గొర్రెల, యూనిట్స్,మెడికల్ షాప్ లు, ఇతర యూనిట్స్ లోకూడా ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయనీ మండిపడ్డారు.దీనిలో, ప్రజా ప్రతినిధుల పాత్ర, అధికారుల పాత్ర, ఎంత,,?దళిత బందు అందుకున్న లబ్ధిదారులతో మాట్లాడినప్పుడు వాళ్ళ బాధను బీజేపీ నాయకులు ముందు వ్యక్తపర్చిన విషయాలపై వాళ్ళ బాధను అర్ధం చేసుకుని,ఇప్పటివరకు ఇచ్చిన దళిత బందు యూనిట్ల పై పూర్తి స్థాయి విచారణ జరిపించాలాన్ని డిమేండ్ చేస్తున్నాం,ప్రతిసారి ఎన్నికల్లో దళితులను మోసం చేస్తూ అధికారంలోకి వస్తున్నా నాయకులారా,మీరు చేస్తున్న మోసాన్ని ప్రజలముందు పెట్టి,ప్రజలతో కలసి మీ దోపిడీని అరికటట్టానికి పోరాటం చేస్తాం, అని హెచ్చరిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమం లో మధిర అసెంబ్లీ కన్వీనర్, ఏలూరి నాగేశ్వరరావు, బీజేపీ జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు, జిల్లా అధికారప్రతినిధి, రామిశెట్టి నాగేశ్వరరావు, పట్టణ మండల అధ్యక్షులు, పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి,బీజేవైఎం జిల్లా కార్యదర్శి, కాసినా నాగభూషణం,సీనియర్ నాయకులు, కొప్పురావూరి రామయోగేశ్వరావు బీజేవైఎం మండల, అధ్యక్షులు కుక్కల రాము, ఉపాధ్యక్షులు, పెరుమాళ్ళపల్లి మోహనరావు, మాదిరాజ్ సాయిరామ్,ప్రధాన కార్యదర్శి, బియ్యవరపు రామకృష్ణ,సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు వారాంతపు సెలవులు వెంటనే అమలు చేయాలి: డి.కిషన్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ తేదీ 1 ప్రజాపాలన ప్రతినిధి తుర్కయంజాల్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు వారాంతపు సెలవులను వెంటనే అమలు చేయాలని, ఈఎస్ఐ, ఈపీఎఫ్ లలో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని, ప్రతి నెలా 5వ తేదీ లోపు కార్మికులందరికీ వేతనాలు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న సబ్బులు, నూనెలు, బట్టలు మరియు చెప్పులు లాంటి రక్షణ పరికరాలను వెంటనే ఇవ్వాలని అలాగే ఎండలు తీవ్రమైతున్న ఈ పరిస్థితుల్లో కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఎండల భారీ నుండి వారిని రక్షించేందుకు ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే పని చేయించాలని కోరుతూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి డి కిషన్ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ సాబేర్ అలీ కి రాగన్నగూడలోని మున్సిపల్ వార్డు కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జె.ఆశీర్వాదం ఎన్ యాదగిరి, తుర్కయంజాల్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మేతరి దాసు యూనియన్ నాయకులు మేతరి నవీన్ కుమార్ చెక్క వెంకటేష్, కంప్యూటర్ ఆపరేటర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి పంట నష్టపోయిన అన్నదాతను ఆదుకోవాలి




ఎర్రుపాలెం మార్చి 31 శనివారం ప్రజాపాలన ప్రతినిది ఎర్రుపాలెం మండలంలోని అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరఫున తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు. ఆరుగాలం కష్టించి అధిక పెట్టుబడులు పెట్టి నోటి కాడికి వచ్చిన పంట ఇలా నేలపాలు అవ్వటం రైతు తల్లఢిల్లీ పోతున్నాడు .వందల ఎకరాల్లో పంట విరివిగ దెబ్బ తినటం వల్ల . దీనిపై క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి రైతులను ఆదుకోవాలని కోరారు. మిర్చి ,మొక్కజొన్న ,మామిడి, రైతులు బాగా తిన్నారు. ప్రభుత్వానికి నివేదిక అందించి ప్రతి ఒక్క రైతుకు నష్టపరిహారం కింద ఒక్కొక్క రైతుకు 25 వేల రూపాయలు పరిహారంగా అందించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ,ఉపాధ్యక్షులు బండారు. నరసింహ రావు ,ప్రతాపరెడ్డి ,వెంకట నరసయ్య ,బూచిపల్లి వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దేవరకొండ ఏడుకొండలు, గుడేటి. బాబురావు, కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు . అదేవిధంగా వ్యవసాయ అధికారులను కూడా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది.

## కోదండ రామాలయంలో మహా అన్నదానం



మధిర రూరల్ ఏప్రిల్ 01 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో పరిధిలో జలుగు మాడు గ్రామంలో 8వ వార్డులో శ్రీ హనమాన్ కోదండ రామాలయంలో ఐదు రోజుల బ్రహ్మోత్సవాలు కార్యక్రమంలో ఈరోజు ఉదయం 11 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం ముఖ్యఅతిథిగా వచ్చిన పలువురు ప్రముఖులు వారిచే ప్రారంభించిన మహాసదాన కార్యక్రమం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో కోదండ రామాలయంలో మహాసదాన కార్యక్రమం చేయటం శుభదినంగా ఆ సీతారామ రామచంద్ర ప్రభు ఆశీస్సులు అందరికీ ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమానికి పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు ఇట్లు జిలుగుమాడు ఆల%బ%య కమిటీ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ బిఆర్ఎస్ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరావు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కోటేశ్వరావు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరావు టౌన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు కౌన్సిలర్ మాధవి రాఘవరావు సిపిఐ నాయకులు బెజవాడ రవి కృష్ణ ప్రసాద్ శంకరాచారి భాస్కర్ రెడ్డి కృష్ణారెడ్డి గ్రామ ప్రజలు భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డివిజన్లో పార్కుల అభివృద్ధికి కృషి:కార్పొరేటర్ చేతన హరీష్



మేడిపల్లి, ఏప్రిల్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) :హబ్సిగూడ డివిజన్లో పార్కుల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు స్థానిక కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్ తెలిపారు. డివిజన్లోని రవీంద్ర నగర్లో ఉన్న కెప్టెన్ వీరా రాజారెడ్డి పార్క్ కమిటీకి శనివారం కార్పొరేటర్ చేతన హరీష్ సమక్షంలో ట్రై కలర్ ఆసుపత్రి యజమానులు జా. చందన్, జా. రంజాన్ 100 కుర్చీలను వితరణ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఉన్న వాకింగ్ పార్కుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని ముఖ్యంగా పార్కుల్లో ఆహ్లాదకరమైన వాతావరణ పెంపొందించడానికి మరిన్ని చెట్లు పెంచడం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం వంటి పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్కు కమిటీ అధ్యక్షులు రుద్ర శేఖర్, రాఘవరెడ్డి, ప్రభాకర్, విట్టల్ రెడ్డి, బిజెపి నేతలు సంజయ్ పటేల్ , న్యాలకొండ సుమన్ రావు, వేములకొండ వెంకన్న, చెల్లోజు ఎల్లాచారి చింతకింది ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ వద్ద గూడ్స్ రైలు ఢీకొనడంతో వృద్ధుడికి తీవ్ర గాయాలు



ఎర్రుపాలెం, ఏప్రిల్ 1 ప్రజా పాలన ప్రతినిధి: రైల్వే స్టేషన్ వద్ద టిక్కెట్ తీసుకొనడం కోసం ట్రాక్ దాటుతున్న ఎన్టీఆర్ జిల్లా పరిటాల గ్రామానికి చెందిన రైతు ఆకుల పెద్దబాబు (56) గూడ్స్ రైలు ఢీకొనడంతో గూడ్స్ రైలు కింద పడి వ్యక్తికి తీవ్ర గాయాలయి ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డాడు. వ్యక్తిని హుటాహుటిగా మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వ్యక్తి యొక్క ఎడమ చేయి తీవ్ర గాయం కావడంతో అత్యవసర చికిత్స కొరకు విజయవాడ ఆసుపత్రికి తరలించారు.

## ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం



మధిర, ఏప్రిల్ 1 ప్రజా పాలన ప్రతినిధి: మధిర పట్టణంలోశ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం వర్తక సంగం లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి శనివారం అ న్న గోవిందం జరుగును. శనివారం అన్నదానం దాతలు కీర్తిశేషులు కాలం శశిరేఖ జ్ఞాపకార్థం వారి భర్త కాలం వీరభద్రం ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ,కపిలవాయి జగన్మోహన్రావు, వెచ్చ శ్రీనివాసరావు, వేముల ఆంజనేయులు, యార్లగడ్డ నరసింహారావు, బొగ్గవరపు గణేష్ తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి..: తల్లాడ సర్పంచ్ సంధ్యారాణి




తల్లాడ, ఏప్రిల్ 1 (ప్రజా పాలన న్యూస్): తల్లాడలోని మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే దారిలో తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని తల్లాడ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి శనివారం ప్రారంభించారు. ఎంపీడీవో రవీంద్రారెడ్డి, ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, ఈవో ఉమాతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎండాకాలంలో దాహార్తి నిమిత్తం ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, వీడిసి చైర్మన్ దగ్గులు శ్రీనివాసరెడ్డి, నాయకులు పొట్టేటి జనార్దన్ రెడ్డి, వార్డ్ మెంబర్ అనంత రాములు. తెళ్ళూరి రఘు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్లను ప్రారంభించిన జడ్పీటీసీ ప్రమీల, సర్పంచ్ రేణుకా..



తల్లాడ, ఏప్రిల్ 1 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలంలోని ముద్దునూరు గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త రంగాపురం, పాత రంగాపురం గ్రామాల్లో సిసి రోడ్లకు తల్లాడ జడ్పిటిసి దిరిశాల ప్రమీల, గ్రామ సర్పంచ్ చింతల రేణుక అంబేద్కర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మంజూరైన నిధులతో ఈ రోడ్లను నిర్మించడం జరుగుతుందని తెలిపారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో ఈ నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, ఎంపీటీసీ రావూరి పద్మ, ఉప సర్పంచ్ తలపు రెడ్డి లక్ష్మి, వార్డు సభ్యులు యరమల గోవర్ధన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కట్టమూడి శ్రీనివాసరావు, చింతా భూపతి రావు, యరమల శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి, పారుపల్లి ప్రసాదు, యరమల వెంకటేశ్వర రెడ్డి, ఎంపీటీసీ ఆదూరి వెంకటేశ్వర్లు, పారుపల్లి రమేష్, రావూరి రామకృష్ణ, గొడుగునూరి నర్సిరెడ్డి పాల్గొన్నారు.

### చింతగుట్టలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ



శంకరపట్నం ఏప్రిల్01ప్రజాపాలన రిపోర్టర్ :శంకరపట్నం మండలం చింతగుట్ట గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ ఆడేపు రజిత ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భరత జాతి దార్శనికుడు అంబేద్కర్ అని ఆమె అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో అంబెద్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సీతారామం బ్యూటీ వడకట్టి మరి పట్టుకుంటుందా..!



బాలీవుడ్ లో హృతిక్ రోషన్ తో నటించిన మృణాల్ ఠాకూర్ తెలుగులో సీతారామం తో సూపర్ పాపులర్ అయ్యింది. సినిమాలో సీతామహాలక్ష్మి అలియాస్ నూర్జహాన్ పాత్రలో ఆమె కనబరచిన అభినయం తెలుగు ప్రేక్షక హృదయాలను గెలిచేసింది. ఇంత టాలెంట్ పెట్టుకుని ఇన్నాళ్లు ఎక్కడ ఉన్నావ్ అన్నట్టుగా ఆమెను పొగిడేశారు.ఒక్క సినిమాతో క్రేజ్ తెచ్చుకునే భామలు చాలా తక్కువ మంది ఉంటారు. ఆ లిస్ట్ లో ఇప్పుడు మృణాల్ కూడా చేరిపోయింది. సీతారామం హిట్ తో ఆమెకు అరడజనుకు పైగా ఆఫర్లు వచ్చాయట. ఆఫర్లు వచ్చాయి కదా అని ఓకే చేయకుండా తన పాత్ర ప్రాధాన్యత ఉంటేనే సినిమా చేస్తానని అంటుందట.ఇప్పటికే నాని 30వ సినిమాలో హీరోయిన్ గా ఫిక్స్ అయిన మృణాల్ ఆ సినిమాలో తన రోల్ తో మరోసారి మెప్పించాలని చూస్తుంది. ఇక మరోపక్క పెద్ద సంస్థల నుంచి ఒకటి రెండు అవకాశాలు వచ్చాయట.కథల విషయంలో మృణాల్ మరీ వడ కట్టినట్టు ఉంటుందని టాక్. ఈమధ్య ఒక స్టార్ హీరో సినిమా ఛాన్స్ వస్తే ఆమె తన రోల్ అంతగా లేదని వద్దనేసిందట. అన్ని సినిమాల్లో ఇంపార్టెంట్ రోల్స్ రావాలంటే చాలా కష్టం. తనకు వచ్చే కొంత స్పేస్ లోనే ఆమె తన టాలెంట్ చూపించాల్సి ఉంటుంది.మృణాల్ చేస్తుంది కరెక్టా కాదా అన్నది పక్కన పెడితే ఒక్కొక్కరు ఒక్కోలా తమ కెరీర్ ని కొనసాగించాలని అనుకుంటారు. బాలీవుడ్ లో వచ్చిన ప్రతి అవకాశాన్ని చేస్తున్న మృణాల్ తెలుగులోనే ఇలా స్పెషల్ కేర్ తీసుకుంటున్నట్టు తెలుస్తుంది.నాని సినిమా కూడా హిట్ పడితే మాత్రం అమ్మడికి ఇక తెలుగులో తిరుగు ఉండదని చెప్పొచ్చు. స్టార్ సినిమాల్లో అవకాశాలు కాదంటే మాత్రం కెరీర్ రిస్క్ లో పడే ఛాన్స్ ఉన్నట్టే. మరి మృణాల్ తన ఆలోచన మార్చుకుంటుందా లేదా అన్నది చూడాలి.

## అక్కడింకా బెటర్ అవ్వాల్సిన "దసరా".?




నాచురల్ స్టార్ నాని హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన లేటెస్ట్ సాలిడ్ మాస్ చిత్రం "దసరా". భారీ అంచనాలు నడుమ ఈ చిత్రం అయితే ఈ రామనవమి కానుకగా రిలీజ్ కాగా ఈ సినిమా నాని నుంచి మొదటి పాన్ ఇండియా సినిమాగా వచ్చింది. మరి ఎన్నో అంచనాలు మధ్య వచ్చిన ఈ సినిమా అనుకున్న లెవెల్లో సాలిడ్ వసూళ్లు రాబడుతుంది కానీ నార్త్ మార్కెట్ లో మాత్రం అనుకున్న రేంజ్ లో వసూళ్లు అందుకోలేదనే చెప్పాలి.చఅక్కడ కూడా గట్టి ప్రమోషన్స్ ని మేకర్స్ చేశారు. కానీ ఇంకా అంతకుమించి రెస్పాన్స్ వస్తుంది అనుకున్నప్పటికీ ఈ సినిమాకి వసూళ్లు మాత్రం ఇంకా ఆ రేంజ్ కి అందుకోలేదనే తెలుస్తుంది. కానీ మొదటి రోజు కన్నా రెండో రోజు కాస్త బెటర్ అయ్యింది అని సో మెల్లగా అందుకునే ఛాన్స్ ఉందని టాక్. మరి అంత కాస్త నమ్మకం పెట్టుకున్న ఈ హిందీ వసూళ్లు అయితే పెరుగుతాయో లేదో చూడాలి.

## ఇక "విరూపాక్ష" టైం షురూ.!





లేటెస్ట్ గా టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా లెవెల్లో వచ్చిన ఇంట్రెస్టింగ్ సినిమా "దసరా" కోసం తెలిసిందే. ఈ సినిమా తర్వాత అయితే రాబోతున్న మరో పాన్ ఇండియా సినిమానే "విరూపాక్ష". మెగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో సుప్రీమ్ సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన ఈ లేటెస్ట్ సినిమా తన కెరీర్ లో మొదటి పాన్ ఇండియా ప్రాజెక్ట్ కాగా అంచనాలు ఉన్నాయి. ఆ మధ్య రిలీజ్ చేసిన టీజర్ తో దర్శకుడు కార్తీక్ దండు మంచి ఆసక్తిని రేపగలిగాడు. మరి ఇప్పుడు సమయం దగ్గర పడుతుండడంతో అయితే మేకర్స్ విరూపాక్ష నెల లోకి అడుగు పెట్టినట్టుగా తెలిపారు. దీనితో ఈరోజు ఏప్రిల్ 1 తో అయితే రిలీజ్ డేట్ ఏప్రిల్ 21 వరకు ప్రమోషన్స్ ఉంటాయని తెలిపారు. మరి దసరా కి అయితే నెక్స్ట్ లెవెల్ ప్రమోషన్స్ చూసాం ఇక ఈ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ కి ఎలా ఉంటుందో చూడాలి. మరి ఈ సినిమాకి అయితే కాంతారా ఫేమ్ అజనీష్ లోకనాథ్ సంగీతం అందించగా బి వి ఎస్ ఎన్ నిర్మాణం వహించారు.

## ఇప్పటికైనా 'ఏజెంట్" హడావుడి మొదలయ్యేనా?



నిన్నటి వరకు అఖిల్ నటించిన ఏజెంట్ సినిమా వచ్చే నెలలో విడుదల కాబోతుంది కనుక మెల్లగా ప్రమోషన్ కార్యక్రమాలు మొదలు పెడతారేమో అని అక్కినేని ఫ్యాన్స్ భావించారు.అయితే ఏప్రిల్ నెల వచ్చేసింది. అఖిల్ ఏజెంట్ సినిమా ఈనెల 28న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. అఖిల్ మార్కెట్ పరిధి దాటి ఈ సినిమాకి ఖర్చు చేశారనే ప్రచారం జరుగుతోంది.ఈ మధ్య కాలంలో సినిమాలు బాగుంటే ఎంత బడ్జెట్ పెట్టినా రికవరీ చేయడం పెద్ద కష్టం ఏమీ కాదు. కనుక ఏజెంట్ సినిమా సక్సెస్ అయితే బడ్జెట్ రికవరీ ఈజీనే అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.అయితే ఏజెంట్ సినిమాకు ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో ప్రమోషన్ కార్యక్రమాలు షురూ కాలేదు. రెండు పాటలు కొన్ని పోస్టర్స్ మినహా ఇప్పటి వరకు ఏజెంట్ ప్రమోషనల్ స్టఫ్ వచ్చిందే లేదు.సినిమా విడుదల నెల వచ్చేసింది. ఇప్పటినుండి అయినా వరుసగా సినిమా కి ప్రమోషన్ కార్యక్రమాలు చేస్తే పర్వాలేదు కానీ లైట్ తీసుకుంటే మాత్రం కచ్చితంగా ప్రభావం పడుతుంది. సినిమాకు మంచి ప్రమోషన్ చేస్తేనే పాజిటివ్ టాక్ వస్తే భారీ ఓపెనింగ్స్ నమోదు అవుతాయి అని తాజాగా దసరా సినిమా ఫలితాన్ని బట్టి మరోసారి నిరూపితం అయ్యింది.దసరా సినిమా కోసం నాని మరియు ఇతర యూనిట్ సభ్యులు సరిగ్గా నాలుగు వారాల నుండి ప్రమోషన్ కార్యక్రమాలు మొదలు పెట్టారు. పాన్ ఇండియా రేంజ్ లో దసరా సినిమాను విడుదల చేయడం జరిగింది.అందుకు తగ్గట్లుగానే నాలుగు వారాల పాటు భారీ ఎత్తున ప్రమోషన్ చేశారు. ఏజెంట్ సినిమాను కూడా పాన్ ఇండియా రేంజ్ లో విడుదల చేయాలని భావిస్తున్నారు. కనుక ఇప్పటి నుండే ప్రమోషన్ కార్యక్రమాలు మొదలు పెట్టాలని అభిమానులు కోరుకుంటున్నారు.ఈ చిత్రంలో అఖిల్ కు జోడిగా సాక్షి వైద్య హీరోయిన్ గా నటించిన విషయం తెల్సిందే. మరో వైపు మలయాళ మెగాస్టార్ మమ్ముట్టీ కీలక పాత్రలో నటించాడు. సురేందర్ రెడ్డి దర్శకత్వంలో ఈ సినిమాను అనిల్ సుంకర నిర్మించారు. ఈ సినిమా పై అక్కినేని ఫ్యాన్స్ తో పాటు ప్రేక్షకులు ఎంతో నమ్మకంగా ఉన్నారు. మరి ఆ నమ్మకం అనుసారంగా సినిమా విజయాన్ని సొంతం చేసుకుంటుందా అనేది చూడాలి.

## సల్మాన్ సినిమా తెలుగులో భారీ రిలీజ్ ప్లాన్..!



బాలీవుడ్ యాక్షన్ స్టార్ సల్మాన్ ఖాన్ సడెన్ గా తెలుగు పరిశ్రమ మీద ఫోకస్ పెట్టాడు. ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి గాడ్ ఫాదర్ సినిమాలో ఒక చిన్న పాత్ర చేసిన ఆయన లేటెస్ట్ గా తను చేస్తున్న కిసి కా భాయ్ కిసి కి జాన్ సినిమాను తెలుగులో రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ కూడా నటించడంతో బాలీవుడ్ లోనే కాదు టాలీవుడ్ లో కూడా ఈ సినిమాపై సూపర్ క్రేజ్ ఏర్పడింది. ఇప్పుడు ఆ క్రేజ్ ని క్యాష్ చేసుకోవాలని చూస్తున్నారు సల్మాన్ సినిమా మేకర్స్.కిసి కి భాయ్ కిసి కా జాన్ సినిమా తెలుగు ఆడియన్స్ కి చూపించాలని ఫిక్స్ అయ్యారు. సినిమాలో వెంకటేష్ చెల్లిగా పూజా హెగ్డే నటిస్తుంది. అంతేకాదు బతుకమ్మ సాంగ్ కూడా పెట్టారంటే సినిమాను తెలుగు ఆడియన్స్ కి ఎంతగా రీచ్ అవ్వాలని చూస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.ఏప్రిల్ 21న రిలీజ్ కాబోతున్న ఈ సినిమా తెలుగులో కూడా భారీ రేంజ్ లో రిలీజ్ ప్లాన్ చేస్తున్నారట. డైరెక్ట్ వెంకటేష్ సినిమా రేంజ్ లో సల్మాన్ సినిమాను ప్రమోట్ చేయాలని చూస్తున్నారు.ఎలాగు తెలుగు వర్షన్ వస్తే మన ఆడియన్స్ ఆసక్తి చూపిస్తారు కాబట్టి కిసి కి భాయ్ కిసి కా జాన్ సినిమాను తెలుగులో భారీ స్థాయిలో రిలీజ్ ఫిక్స్ చేశారట. తెలుగులో బిజినెస్ కూడా బాగానే జరిగినట్టు తెలుస్తుంది. తెలుగు ఆడియన్స్ కు సమ్మర్ ట్రీట్ ఇచ్చేందుకు వెంకటేష్ తో కలిసి వస్తున్నారు సల్మాన్ ఖాన్. ఈ సినిమాలో సర్ ప్రైజ్ గా చరణ్ కూడా కనిపిస్తాడని అంటున్నారు. చరణ్ సినిమాలో కెమియో ఉంటుందని టాక్.మొత్తానికి సల్మాన్ కూడా తెలుగు మార్కెట్ మీద కన్నేశాడు. ఈమధ్య తెలుగు సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో చేస్తున్న హడావిడి చూసి మన సినిమాలు అక్కడ ఆడినట్టే హిందీ సినిమాలను కూడా తెలుగు ఆడియన్స్ కి ఎక్కించాలని చూస్తున్నారు. ఇప్పటికే రణ్ బీర్ కపూర్ బ్రహ్మాస్త్ర తెలుగులో కూడా మంచి ఫలితాన్ని దక్కించుకుంది. పఠాన్ కూడా పర్వాలేదు అనిపించుకుంది సో అందుకే సల్మాన్ ఖాన్ కూడా ఇక్కడ సత్తా చాటాలని చూస్తున్నాడు.

## ఓటిటిలో స్ట్రీమింగ్ కి వచ్చేసిన కళ్యాణ్ రామ్ "అమిగోస్".!




నందమూరి టాలెంటెడ్ హీరో నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా ఆశికా రంగనాథ్ హీరోయిన్ గా దర్శకుడు రాజేంద్ర రెడ్డి తెరకెక్కించిన లేటెస్ట్ ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ %ళి%చిత్రం "అమిగోస్" కోసం తెలిసిందే. డోప్లాంగర్స్ అనే ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్ తో తెరకెక్కించిన ఈ సినిమా అయితే బాక్సాఫీస్ దగ్గర అనుకున్న రేంజ్ సక్సెస్ ని అందుకోలేకపోయింది. కానీ చూసిన కొద్ది మందిలో కూడా చాలా మందికి నచ్చింది అని టాక్ ఉంది.ఇక ఈ సినిమా అయితే ఓటిటి స్ట్రీమింగ్ కి చాలా సమయం తీసుకుంది అని చెప్పాలి. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు దిగ్గజ ఓటిటి సంస్థ నెట్ ఫ్లిక్స్ వారు సొంతం చేసుకోగా ఇందులో ఈ చిత్రం అయితే ఈరోజు నుంచి అందుబాటులోకి వచ్చేసింది. మరి అప్పుడు ఎవరైనా ఈ సినిమా మిస్ అయ్యి ఉంటే ఈసారి చూసి ఎంజాయ్ చెయ్యొచ్చు. ఇక ఈ సాలిడ్ సినిమాకి అయితే జిబ్రాన్ సంగీతం అందించగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహించారు.


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

రూపాయి పెట్టుబడి లేకుండా...
భాగస్వాములు అవ్వండి...

భారతదేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా, కొన్ని వర్గాలు,కొన్ని పార్టీల చేతిలో కీలుబొమ్మగా ఉన్న విషయం విధితమే. దీని వలన, 3 ఎస్టేట్స్ అయినటువంటి పార్లమెంట్, ఎగ్జిక్యూటివ్, జ్యూడిషరీ వ్యవస్థలోని తప్పిదాలను ప్రపంచానికి తెలియపరచలేకపోతుంది. మరీ ముఖ్యంగా ఈ దేశం బాగుండాలని కోరుకునే OC లలోని అభ్యుదయ వాదులు , బీసీ, ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్, ముస్లిం,మైనార్టీలు వారి సమస్యలు ప్రభుత్వాలకు తెలియకపోవడం వలన దేశాభివృద్ధిలో బహుజనులు పాలు పంచుకోలేక పోతున్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన విధంగా
"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు,
బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు"

అని చెప్పిన దాన్ని స్ఫూర్తిగా తీసుకుని ,ప్రజాపాలన తెలుగు దినపత్రిక ను మండలాల వారీగా పెట్టుబడి లేకుండా 60 % - 40% నిష్పత్తిలో పాట్నర్ షిప్ ఇస్తుంది. మీ మీ ప్రాంతం లో 100 లేదా 50 పేపర్లు చొప్పున తీసుకొని పార్ట్నర్‌గా చేరి మీ ప్రాంతంలో పత్రికాధిపతిగా ఆదాయంతో పాటు ఎనలేని గౌరవాన్ని పొందండి.

వివరాలకు ఈ క్రింది నంబర్లలో సంప్రదించండి.
8886022523,9000621111,9948725373


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989